






# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 29, జూన్, 2025




# కోడి కూసేలోపే భూ కబ్జా!



కొత్తగూడెం ఆర్సీ, సూర్య(మేజర్ న్యూస్)- కోడి కూసేలోపే భూమి కబ్జా చేసేసింది ఓ కిలాడీ లేడీ. డాక్యుమెంట్లు లేవంటూ, సరైన పత్రాలు కావంటూ గారడీ చేసింది ఘరానా లేడీ. శనివారం మార్వాడి క్యాంప్, పాత కోత్తగూడెం ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వివరాల్లోకెళ్తే అంబేద్కర్ కాలనీ, మార్వాడి క్యాంప్ లో నివాసం ఉంటున్న రాయపూడి సుజాత తన భర్తకు అదేవిధంగా వారి అక్క పుట్టి మమత కి వారి తండ్రి నుండి సంక్రమించిన నాలుగు రూముల ఇళ్ళు ఇంటి ఆవరణలో ఉన్న పెరడు పూర్తిగా కలిపి సుమారు 300 చదరపు గజముల విస్తీర్ణం కలిగిన ప్లాటును వారి ఇద్దరికి 2015 సంవత్సరంలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వారి మామ సమక్షంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

2లో

అన్నీ ఉన్నా అన్యాయమే జరిగింది..?

ఓ బాధితురాలి ఆవేదన

## ఒక పట్టాకు రెండు చోట్ల భూమి?

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- ఒక పట్టాకు రెండు చోట్ల భూమి ఉంటుందా అంటే చర్ల మండల కేంద్రంలో అలాగే ఉంటుందనే విధంగా రాజకీయ నాయకులే పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చర్ల మండల కేంద్రంలోని వైకుంఠ ధామం వెనుక సుమారు 16 ఎకరాల భూమి తమకు కేటాయించిన భూమే అని విజయ కాలనీకి చెందిన గిరిజనులు 2021 వ సంవత్సరం ఆగస్టు నెలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేసారు.



- గతంలో ఒకచోట.... ప్రస్తుతం మరోచోట
- ఇంతకూ పట్టాలో ఉన్న భూమి ఎక్కడ?
- గిరిజనులను పక్కదారి పట్టించడంలో మర్మమేమిటి?
- రెవెన్యూ అధికారుల మౌనానికి అర్థమేమిటి?



విత్తనాలు చల్లుతున్న మాజీ ఎంపీ మిడియం బాబూరావు (ఫైల్ ఫోటో)



ఫైల్ ఫోటోలు

వివరాలు 2లో..





## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : హైదరాబాద్ లోని ముఖ్య మంత్రి నివాసం లో శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు . అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాల నిధుల మంజూరు , పలు సమస్యలు గురించి వారితో చర్చించి పలు సూచనలు తీసుకొనడం జరిగింది అని తెలిపారు.



## వైద్య శాఖ మంత్రితో ఎమ్మెల్యే రాగమయి భేటీ

పలు సమస్యలు వివరించిన ఎమ్మెల్యే

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పెనుబల్లి, కల్లూరు మండలంలో ఆరోగ్యశాఖ పరమైన విషయాలను, సమస్యలను తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద వివరించారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హైదరాబాద్ సెక్రటేరియట్ లో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ తో భేటీ అయ్యారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని కల్లూరు, పెనుబల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో పలు అభివృద్ధి కార్యక్రమాలు,సత్తుపల్లి 100 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రి, నూతన నర్సింగ్ కాలేజీ పలు సమస్యలు గురించి మంత్రి రాజనర్సింహతో చర్చించారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి
- నూతన ప్రాంతీయ ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు
- సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



2లో

ఖమ్మం బ్యూరో/సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్ జూన్- 28 : ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

మొదటి పేజీ తరువాయి





జిల్లా కలెక్టర్, సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రి అంతా కలియతిరిగి, స్కానింగ్ గది, జనరల్ ఓపి, డ్రెస్సింగ్ రూం, ఇంజక్షన్ రూం, ఎక్స్ రే రూం, డెంటల్ విభాగం, ఫార్మసీ, డయాలసిస్ వార్డులను లను పరిశీలించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్, ఎన్సిడి సర్వే గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి అడిగి, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల వైద్యులు ఉన్నారా, ఏ ఏ విభాగాల వైద్యుల అవసరం ఉన్నది అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్, ఎక్స్ రే విభాగంలో టెక్నీషియన్ లు ఉన్నది, ఇంకా ఏమేం అవసరాలు ఉన్నది ఆడిగారు. నాల్గవ తరగతి సిబ్బంది సరిపోను ఉన్నట్లు, క్రొత్త భవనానికి తగ్గట్లు పారిశుద్యానికి మరింత సిబ్బంది నియమించుకోవచ్చన్నారు. పారా మెడికల్ సిబ్బంది వివరాలు అడిగారు. అందుబాటులో ఉన్న మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జనరల్ ఓపి ఆన్ లైన్ లో జరుగుతుందా, మాన్యువల్ గా జరుగుతుందా అని అడిగగా, రెండు విధాలుగా జరుగుతున్నట్లు వైద్యాధికారులు సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ ఓపి నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డయాలసిస్ విభాగం ద్వారా ప్రతి రోజు 20 మందికి డయాలసిస్ చేపడుతున్నట్లు, ఏరియా ఆసుపత్రి పరిధిలో 41 మంది రోగులు డయాలసిస్ కొరకు నమోదైనట్లు, వీరే రిపీటెడ్ గా వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి వచ్చాక కాక, రాకుండా నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆహారం, జీవన శైలి పై చైతన్యం తేవాలని కలెక్టర్ అన్నారు. పెయిన్ కిల్లర్ల వాడకం తగ్గించాలని, మెడికల్ షాపులు పెయిన్ కిల్లర్ల అమ్మకంపై నియంత్రణ చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రికి కావాల్సిన పరికరాలు అందజేస్తామని, కాంట్రాక్టు రెన్యూవల్ కు చర్యలు చేపడతామని, ఆసుపత్రిలో జనరల్ సర్జన్ నియామకానికి, అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై చైతన్యం కలిగించాలని కలెక్టర్ అన్నారు. మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యాధికారులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్, రూ. 34 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి నూతన భవనాన్ని క్షుణంగా పరిశీలించారు. కొత్త భవనంతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. రూ. 25 కోట్లతో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల నూతన భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిసిహెచ్ఓ డా. రాజశేఖర్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## సింగరేణి సిఎంఓ.ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన మోదుగు జోగారావు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, మెయిన్ హాస్పిటల్ లో సింగరేణి హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కరణ్ రాజ్‌కుమార్‌ను శనివారం మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మర్యాద పూర్వంగా కలిసి పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నల్ల బంగారం వెలుగు సూర్యులు,తెలంగాణ రాష్ట్రాన్ని వెలుగులతో విరజిల్లింపజేస్తున్న సింగరేణి కార్మికులకు సేవలు చేస్తున్న, సింగరేణి హాస్పిటల్ యాజమాన్యంకు,సింగరేణి హాస్పిటల్ సిబ్బందికి ఈ సందర్భంగా జోగారావు కృతజ్ఞతలు తెలిపారు.

# కోడి కూసేలోపే భూ కబ్జా !

మొదటి పేజీ తరువాయి

అదే ఇంటి ప్రక్కన నివాసం ఉండే చనిగ రోషమ్మ అనే మహిళ తన కుటుంబసభ్యులు కలసి ఉదయం బాధితురాలు సుజాత నిద్రలేచే సరికి ఇంటి ఆవరణకు ఉన్న గోడను పగలగొట్టి ఆవరణలో ఖాళీగా ఉన్న పేరడను ఆక్రమించేందుకు కంచెను ఏర్పాటు చేసి బాధితులు లేచి చూసేసరికి గోడ పూర్తిగా నేలమట్టం చేసింది ఆ లేడీ. ఏం చేస్తున్నారు అని ప్రశ్నించగా వారిపై దాడికి ప్రయత్నించి, అసభ్యకర పదజాలం చేస్తూ భయభ్రాంతులకు గురిచేశారని బాధితురాలు తెలిపింది. ఇంట్లోకి వెళ్లడానికి వీలు లేకుండా గుమ్మద్వారాల ముందు కంచెను ఏర్పాటు చేసి తమని రోడ్డుపై ఉండేలా చేసిందని తన ఆవేదన వ్యక్తం చేసింది. ఇదే విషయమై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని విచారించారని కంచను పూర్తిగా తొలగించాల్సి ఉన్నా కూడా పోలీసులు తొలగించలేదని, అన్ని డాక్యుమెంట్లు పోలీసులకు అందజేసిన తమకు న్యాయం జరగక పోగా అన్యాయమే జరిగిందంటూ బాధితురాలు ఆరోపించింది. ఎటువంటి అనుమతి కానీ జాగకి సంబంధించిన డాక్యుమెంట్ కానీ తమపై దాడి చేసిన వారి వద్ద లేవని వాటిని పోలీసు వారు వారిని అడగకుండా తమకు అన్యాయం చేశారని వాపోయింది. ఈజీ మనికి అలవాటు పడి, రాజకీయ నాయకుల అండా దండాలు కలిగి అమాయక ప్రజల భూములను భాజాప్తుగా స్వాహా చేయడం ఇలాంటి వారికి సర్వ సాధారణమైపోయింది. సహాయం కోసం వెళ్ళిన వారికి న్యాయం జరిపించవలసిన పోలీసులు కూడా ఇదే తరహాలో వ్యవహరిస్తే అమాయక ప్రజలు ఏమైపోతారో అంటూ మేధావి వర్గాలు విచారం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ శాఖ బాధితురాలు సుజాత కుటుంబానికి ఎటువంటి న్యాయం చేస్తుందో వేచి చూడాలి.

# ఒక పట్టాకు రెండు చోట్ల భూమి?





మొదటి పేజీ తరువాయి

పోరాటం ఉధృతమవడం, గిరిజనుల పట్టాల్లో ఉన్న భూమి రెవెన్యూ అధికారులకు అంతుచిక్కక పోవడంతో వారు కూడా చేతులెత్తేయడంతో వైకుంఠ ధామం, డంపింగ్ యార్డులకు అనుకొని ఉన్న సుమారు 16 ఎకరాల భూమిని పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంచుకుని సాగు చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా విజయకాలనీ, తాటిగుంపు మధ్యగల సుమారు మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని గత కొంత కాలం క్రితం కొందరు వ్యక్తులు పాకలు వేసి ఆక్రమించడంతో బహుజన సమాజ్ పార్టీ నాయకులు ప్రభుత్వ భూమిని కబ్జా నుండి కాపాడాలంటూ పత్రికా ప్రకటనలతో పాటు రెవెన్యూ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఆక్రమణకు గురైన మూడు ఎకరాల భూమిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జెండా దిమ్మలు నిర్మించి 28 మంది గిరిజనుల కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాడింది సాధించుకున్నది ఈ భూమినే అంటూ గురువారం పత్రిక ప్రకటన ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేసింది. 2021 వ సంవత్సరంలో వైకుంఠధామం పక్కన ఉన్న భూమిని 28 మంది గిరిజనులకు తామే పంచి ఇచ్చిన నాయకులు ఇప్పుడు వేరే భూమిలో ఆ గిరిజనులతో, వారికి ఇచ్చిన పట్టాలను చూపెడుతూ ఈ భూమినే మేము పోరాటం ద్వారా దక్కించుకున్నామని చెప్పడం మండల ప్రజలతోపాటు అధికారులకు కూడా విస్మయం కలిగిస్తుంది.

### 2021లో పోరాటం సాగింది ఇలా....

ఏకలవ్య పాఠశాల నిర్మించడానికి చర్ల మండల కేంద్రంలోని వైకుంఠధామం పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలో సన్నాహాలు జరుగుతుండగా విజయ కాలనీకి చెందిన 28 మంది గిరిజనులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకొని ఆ భూమికి తమకు గతంలోనే పట్టాలు ఇచ్చారని తెలిపి అక్కడే పాకలు వేసుకొని పగలు రాత్రి అక్కడే ఉంటూ పోరాటాన్ని కొనసాగించారు. గిరిజనులకు ఇచ్చిన పట్టాల్లో ఉన్న భూమి రెవెన్యూ అధికారులకు కూడా కనబడకపోవడంతో గిరిజనుల వాదనకు బలం చేకూరినట్లు అయింది. పోరాటం సెగ జిల్లా స్థాయికి చేరడంతో అప్పటి జిల్లా జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు చర్లకు వచ్చి గిరిజనులు పోరాటం చేస్తున్న భూములను పరిశీలించి సర్వే నిర్వహించి గిరిజనులకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో తమకు దేవుడే దిక్కు అంటూ ఆ స్థలంలో ఉన్న వేప చెట్టు కింద ముత్యాలమ్మను ప్రతిష్టించి పూజలు కూడా చేశారు. రెవెన్యూ అధికారులలో చలనం లేకపోవడంతో సిపిఎం నాయకులు ఒక అడుగు ముందుకు వేసి సదరు భూమిని దున్ని విత్తనాలు చల్లి సాగు చేశారు. విత్తనాలు జల్లే కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీ మీడియం బాబురావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, అప్పటి మండల నాయకులు పాల్గొన్నారు. 28 మంది గిరిజనులకు 16 ఎకరాల భూమి అనధికారికంగా పంచి ఇచ్చారు. అయితే వీరికి పట్టా లో ఉన్న భూమిని కొంత కొంత తగ్గించి నలుగురు పట్టాలు లేని వారికి కూడా భూములు పంచి ఇచ్చినట్లుగా సమాచారం.

### భూమి పక్కకు జరిగిందా?

అప్పట్లో 28 మంది గిరిజనులు పోరాడి అనధికారికంగా పంచుకున్న భూమిని వదిలి ఇప్పుడు మరో భూమిని చూపెడుతూ ఆ భూమిని మేము పోరాడి సాధించుకున్నది అని చెబుతుండడంతో భూకంపం వచ్చి ఆ భూమి ఇక్కడికి జరిగిందా అని మండల కేంద్రంలోని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడ ఖాళీ భూమి కనబడితే ఆ భూమిని మేము పోరాడి సాధించుకున్నాము అని అనడం వెనుక ఎవరి స్వార్ధ ప్రయోజనం ఉన్నదోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. గతంలో పంచుకున్న భూమిలో పత్తి, జామాయిల్ తదితర పంటలు సాగు చేస్తుండగా విజయ కాలనీ తాటి గుంపు మధ్యగల ప్రభుత్వ భూమి తమదే అంటున్నారు అందులో ఏ పంటలు సాగు చేయకుండా 5,10, 20 సెంట్లు చొప్పున ఫెన్సింగ్ లు ఏర్పాటు చేసి అమ్ముతున్నారని వినికిడి. కాగా ప్రభుత్వ భూమిలో ఫెన్సింగ్ లు ఏర్పాటు చేసింది కూడా పేదల కోసం పోరాడుతున్నామని చెప్పుకునే ఒక పార్టీకి చెందిన రాజకీయ నాయకులేనని తెలుస్తోంది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి విజయ కాలనీ తాటికంపు మధ్య గల ప్రభుత్వ భూమిలో ఈ భూమి ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టించి సర్కారు స్థలాన్ని కాపాడాలని, విజయ కాలనీకి చెందిన 28 మంది గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాల ప్రకారం భూమిని అప్పగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుండాల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి కోరారు. శనివారం గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్తీ అభాజన బాగా దారి అభియాన్ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు అవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు, వితంతు పెన్షన్లు, ఆయుష్మాన్ భారత్, కిసాన్ క్రెడిట్ కార్డులు, పెన్షన్ యోజన, జన్ధన్ యోజన, గరీబి కళ్యాణ్ యోజన,జీవనజ్యోతి బీమా యోజన, కిసాన్ సన్మాన్ యోజన,మాతృ వందన యోజన,సురక్ష బీమా యోజన, ఉజ్వల యోజన,విశ్వకర్మ యోజన, సీకల్ సెల్ టెస్టింగ్, సుకన్య సమృద్ధి యోజన, డామిసేల్ సర్టిఫికెట్స్, ఎంజిఎన్ఆర్ఇజే జాబ్ కార్డ్స్, నూతన ఆధార్ కార్డ్, ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ తో పాటు ఇతర సమస్యలపై గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో గిరిజన సంక్షేమ శాఖ డిఎం తరపున కే సమ్మయ్య, గుండాల ప్రభుత్వ వైద్యులు మనీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, మాజీ ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, పిసా కమిటీ సభ్యులు పీ పెంటయ్య, జి నరసింహారావు, వీసం కృష్ణ, ఏ ఈ ఓ బాలరాజు, పొంబోయిన ముత్తయ్య, కృష్ణ వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

## జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణంలోని ప్రభుత్వ బాలబాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం వాటి వలన కలిగే దుష్ఫలితాలు, అక్రమ రవాణా అరికట్టడంపై చిన్న వయస్సు నుండి అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాలు వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాల గురించి, అక్రమ రవాణా విద్యార్థి, విద్యార్థులు తెలిసిన వ్యక్తుల ద్వారా గాని, తెలియని వ్యక్తుల ద్వారా గాని వారికి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులని తీసుకోవద్దని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు బార్ అధ్యక్షుడు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్య దర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు కొండ నారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్.ఎం ఓ ఉమా శంకర్, బోధన, బోధనేతర , కోర్టు,పోలీసు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ తోటలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని మందలపల్లి గ్రామ శివారులో ఉన్న పామాయిల్ తోటలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం అయినట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి శనివారం తెలిపారు. మందలపల్లి గ్రామానికి చెందిన అడపా వెంకటేశ్వరరావు పామాయిల్ తోటలో సుమారు 35 సంవత్సరాల యువకుడి మృతదేహం ఉన్నట్లు పామాయిల్ తోటలోకి కూలి పని కోసం వెళ్లిన కొందరు చూసి స్థానిక పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు. ఈ క్రమంలోనే మందలపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మహాదేవ గోపి ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

# విశ్వామిత్ర చౌహాన్‌ను అభినందించిన కలెక్టర్





**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** పర్యావరణ పరిరక్షణ కొరకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న మూడు విశ్వామిత్ర చౌహాన్ భద్రాద్రి కొత్తగూడెం డిఎఫ్ఓ కార్యాలయంలో ఐఎఫ్ఎస్ అధికారి క్రిష్ణ గౌడ్ కి అడవుల నుండి సేకరించిన వివిధ రకాల వృక్ష జాతికి సంబంధించిన లక్షలాది గింజలను శనివారం అందజేశారు. అందుకు అధికారులు చౌహాన్ ను ప్రశంసిస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ చేతుల మీదుగా విశ్వామిత్ర చౌహాన్ కు ప్రశంస పత్రం ను అందజేశారు. ముందుగా వనవిహార్‌లో ఫారెస్ట్ అధికారుల సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అదేవిధంగా జిల్లా అటవీ శాఖ అధికారితో కలిసి ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఫారెస్ట్ కార్యాలయం ఆవరణలో మామిడి మొక్కలు నాటారు. ఈసందర్భంగా కలెక్టర్ జితీష్ పాటిల్, డిఎఫ్ఓ అధికారి ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ ను ప్రత్యేకంగా అభినందించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏపీ ఓ రాహుల్, ట్రైనీ ఐఏఎస్ అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి డైరెక్టర్ పాను సన్మానించినగుర్తింపు సంఘం నాయకులు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) :** సింగరేణి నూతన డైరెక్టర్ పర్సనల్ అండ్ వెల్ఫేర్‌గా భాద్యతలు చెపట్టి ఇల్లందు ఏరియా పర్యటనకు విచ్చేసిన గౌతమ్ పోట్రు ను గుర్తింపు సంఘం (ఎఐటియుసి) నాయకులు శాలువాతొ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి ఔషధ మొక్క అందజేసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూసింగరేణిలో ఇల్లందు ఏరియాకు 135 సంవత్సరాల చరిత్రను కలిగి ఉన్నదనీ, బొగ్గు పుట్టినిల్లు అయినా ఇల్లందు ఏరియా ఎటువంటి అభివృద్ధికి నోచుకోక నూతన గనులు లేక మూతపడే స్థితికి చేరుకుందని అన్నారు. ఇల్లందు ఏరియా మనుగడ ను దృష్టిలో పెట్టుకొని జెకె విస్తరణ ఉపరితల గని పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభం అయ్యే విధంగా చూడగలరని, అదేవిధంగా బొగ్గు ఉత్పత్తి పనులను సింగరేణి కార్మికులు నిర్వహించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని,మూత పడుతున్న జే కే ఉపరితల గనిలో పంపు స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను త్వరితగతిన నిర్మించి ప్రారంభించాలని కోరారు. అదేవిధంగాబ్రిటిష్ కాలం నాటి నుండి ఎన్నో అపురూప దృశ్యాలు, ఆనాటి పనిముట్లు కొత్తవి తర పూర్వపు గుర్తులు కలిగి ఉన్నందున ఇక్కడ మ్యూజియం ఏర్పాటు చేసినట్లయితే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు.సింగరేణి అన్ని ఏరియాలలో ఎన్ సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు సింథటిక్ షటిల్ కోర్టులు ఏర్పాటు చేశారని,అదే తరహాలో ఇల్లందు ఏరియాలో కూడా ఒక సింథటిక్ షటిల్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేస్తుంది అందులో భాగంగానే ఇల్లందు ఏరియాలో ఒక ఎకో న్యాచురల్ పార్కును ఏర్పాటు చేయాలని, జెకె విస్తరణ ఉపరితల గని ఏర్పాటు చేసే ప్రాంతంలో సుమారు 80 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారికి గతంలో జేకే ఉపరితల గని వారికి అందించిన విధంగా వీరికి కూడా ప్రత్యేక ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరడంతో పా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, క్లర్క్ స్టాఫ్ ఇంచార్జి షెక్ ముస్తఫా, ఫిట్ కార్యదర్శులు, నూనె శ్రీనివాస్, ఎన్ లచ్చిరామ్, దాట్ల వేంకటేశ్వర్లు,జయరాజ్, చాంద్ పాష, బానోత్ బాలాజీ,బొల్లెద్దుల శ్రీనివాస్, వీరన్న, ఎస్ రవి, తిరుమల రావు, దుస శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా డ్రైవ్




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణ పరిధిలోని అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు బెంగుళూర్ ఎస్ఎస్ఈ ప్రొటెక్ కంపెనీ వారిచే శనివారం మెగా డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో 110 మంది నియమితులు అవ్వడం జరిగింది. బీటెక్ ఫైనల్ ఇయర్ కంప్లీట్ అయిన వెంటనే ఉద్యోగాల్లో జాయిన్ అవ్వడానికి కావలసిన పత్రాలను కూడా అందజేశారు. గత రెండు, మూడు నెలల్లో వివిధ కంపెనీలు నిర్వహించిన నియామకాల్లో నియమితులైన ఎంతోమంది విద్యార్థినులను కళాశాల చైర్మన్ డాక్టర్ టి.భరత్ కృష్ణ, టి.అవని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవి మాట్లాడుతూ తమ కళాశాలలో చదివే విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యను,ఉపాధి అవకాశాల కు కావలసిన నైపుణ్యాన్ని మొదటి సంవత్సరం నుండే అందజేస్తు న్నామని తెలిపారు. ఈ అవకాశాలను ఉపయోగించుకొని నియమితులైన విద్యార్థినులను అభినందరించారు. కళాశాల విద్యార్థినులు ఎంపిక కావడం పట్ల డైరెక్టర్ డాక్టర్ ఎన్ .వి .సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ జి .వెంకన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ పి.సుధీర్ కుమార్, ఎల్.ప్రశాంత్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన తెలంగాణ ఆవిర్భావ సాంస్కృతిక ఉత్సవాలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ పుర ప్రముఖులు, పాకాల పాటి కృష్ణయ్య సాంస్కృతిక కళాపీఠం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఈనెల 28, 29, 30 తేదీలలో జరుగు కార్యక్రమాలలో భాగంగా శనివారం స్థానిక కేటీపీఎస్ సీతారామ కళ్యాణ మండపంలో చీఫ్ కేటిపిఎస్ 7వ స్టేజ్ ఇంజనీర్ ఓ అండ్ ఎం కే. శేఖర్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. మూడు రోజులు పాటు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అనంతరం షేక్ భాషా బృందం ప్రదర్శించిన తెలంగాణ ధూంధాం, బాల నాట్య కళానిలయం డబ్బు రాము ఆధ్వర్యంలో చిన్నారుల తెలంగాణ నృత్యాలు ,శాస్త్రీయ నృత్యాలు, పాండవ కృష్ణ భజన నాట్యమండలి దుమ్ముగూడెం వారిచే భక్తి గీతాలు సభికులను అలరించాయి. అదేవిధంగా ఏకపాత్రాభినయ పోటీలలో భాగంగా కొమరం దామోదరావు ప్రదర్శించిన యమహెూ యమధర్మరాజు, గునిగంటి లక్ష్మీనారాయణ ప్రదర్శించిన విశ్వామిత్ర ఏకపాత్ర, ఎం బాలస్వామి ప్రదర్శించిన నారద పాత్ర, నరసరావుపేట ఎం శ్రీనివాసరావు సంగీత విద్వాసుల బృందం ఆలపించిన భక్తి గీతాలు, నరసరావుపేట పసుపులేటి పున్నయ్య ప్రదర్శించిన రాయబార నాటకం నుండి కర్ణుడు, నరసరావుపేటకు చెందిన సిహెచ్ కోటేశ్వరరావు ప్రదర్శించిన గయోపాఖ్యానం కృష్ణ పాత్ర సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మధిర రంగస్థలం కళాకారుల సమైక్య అధ్యక్షులు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్,మధుర బాలోత్సవ్ కన్వీనర్ బాబులా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్ కి ఆచార్యులు , కాపర్తి వెంకటాచారి, జొన్నాడ కృష్ణ, జ్యోతిరావు పూలే జిల్లా అధ్యక్షులు ముత్యాల హనుమంతరావు, వర్తక సంఘ కన్వీనర్ కృష్ణ, నిర్వాహక కమిటీ గౌరవ అధ్యక్షులు యాసం నేని వెంకటేశ్వర్లు, కన్వీనర్ కొండం వెంకన్న, సంస్థవ్యవస్థాపకులు , పాకాలపాటి రోశయ్యచౌదరి పాల్గొన్నారు.



## ఈనెల 30 వ కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** ఈనెల 30 వ కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు పిలుపుమేరకు ఈ నెల 30వ తేది ములకలపల్లి మండలంలోని పూసుగూడెం గ్రామం దగ్గర గల సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ 2 వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సస్యశ్యామలం చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అమ్మగారి పల్లి వద్ద సీతారామ ప్రాజెక్టును మొదలుపెట్టి రూ 18 వేల కోట్లతో సుమారు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. 10 శాతం పనులు మిగిలి ఉండగా 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గత 18 నెలలుగా ఈ ప్రాజెక్టు పనులను పట్టించుకోవడం మానేసిందని ఆరోపించారు. కానీ గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ములకలపల్లి మండలంలోని పూసుగూడెం వద్ద నిర్మించిన పంప్ హౌస్ 2 వద్దకు వచ్చి హంగు, ఆర్భాటాలతో సీతారామ ప్రాజెక్టును ప్రారంభించడం ఆ తర్వాత మిగిలిన 10 శాతం పనులను చేయించకపోవడం ఈ ప్రాంత రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు సాగునీటిని ఈ జిల్లా రైతులకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నియోజకవర్గాలకు, వారి జిల్లాకు, నల్గొండ జిల్లాకు తరలించకపోవడం బాధాకరమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎటువంటి సాగునీరు అందుబాటులో లేదని సీతారామ ప్రాజెక్టు నీరు వస్తేనే ఇక్కడి రైతులకు సాగునీరు అందుతుందని ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సాగర్ జలాలు అందుబాటులో ఉన్నా గాని భద్రాద్రి జిల్లా నుండి సాగునీరు ఇక్కడ రైతులకు ఇవ్వకుండా తరలించుకుపోవడం బాధాకరమని తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం అనంతరం జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు ప్రతిరోజు తీవ్ర ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, కొట్టే రాఘవేంద్ర (రవి), ఆలకుంట శోభన్, గంగాధరి పుల్లయ్య, తోట లోహిత్ సాయి, దరిమెళ్ళ మురళీకృష్ణ, గిద్దలూరి శివ సాయి, కూరెల్లి మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కేటిపిఎస్‌లో జరిగిన ప్రమాదనికి యాజమాన్యమే బాధ్యత వహించాలి

### సుబ్బారావు కుటుంబానికి రూ 1కోటి నష్టపరిహారం చెల్లించాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** పాల్వంచ కేటీపీఎస్‌లో శుక్రవారం జరిగిన ప్రమాదానికి కేటిపిఎస్ యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీపీఎస్ ప్రమాదంలో మరణించిన సుబ్బారావు కుటుంబానికి రూ 1కోటి నష్టపరిహారం, అయన కుమారుడికి ఇంజనీరింగ్ స్థాయి ఉద్యోగం జెన్కో యాజమాన్యం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ ప్రమాదానికి కారణం నిర్లక్ష్యంగా హైడ్రోజన్ సిలిండర్ నిర్వహణ, నిపుణులైన వారి పర్యవేక్షణలో చేయాల్సిన పనులని ఆర్టిజన్ కార్మికులతో చేయించడం, అదేవిధంగా కమర్షియల్ సిలిండర్లు వాడాల్సిన దగ్గర డొమెస్టిక్ సిలిండర్లను వాడటం ఇటువంటి సంఘటనల కారణంగానే ప్రమాదం జరిగిందన్నారు. ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా జెన్కో యాజమాన్యం చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్సులు కల్లోజు నాగరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### నిత్యం పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరించాలి

### 100 డయల్ కు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకోవాలి

### బాధితులకు అండగా ఉండాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### అశ్వాపురం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పి








**అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్) –** పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిత్యం పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. శనివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ సందర్శించారు. ఆయనకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి జిల్లా ఎస్పీ కి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలుటి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పర్యావరణం పరిరక్షణ మనందరి బాధ్యతని అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి స్టేషన్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో మై ఫేవరెట్ డాల్ కార్యక్రమం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణపరిధిలో దమ్మపేట సెంటర్ లోని త్రివేణి కిడ్స్ పాఠశాలలో కిండర్ గార్డెన్ విద్యార్థులకు మై ఫేవరెట్ డాల్ కార్యక్రమం శనివారం ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ, కిడ్స్ ఇంచార్జ్ జి కవిత, అధ్యక్షత వహించగా కిండర్ గార్డెన్ తరగతులను బోధించే ఉపాధ్యాయినులు వారి వారి తగలదుల విద్యార్థులు తీసుకువచ్చిన బొమ్మలతో వారిని డాన్స్ చేయిస్తూ అభినయింప చేశారు. దీనితో విద్యార్థుల ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ మాట్లాడుతూ పిల్లల వ్యక్తిత్వ విశ్వాసానికి అవసరమయ్యే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్యాంపస్ ఇంచార్జ్, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరివాడు మా సీతారాముడు

### నాగా సీతారాములును సన్మానించిన చాతకొండ కాంగ్రెస్ నాయకులు



**సుజాత నగర్, సూర్య(మేజర్ న్యూస్) –** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు ను చాతకొండ కాంగ్రెస్ నాయకులు అయన స్వగృహంలో శనివారం శాలువాతో సత్కరించి సన్మానించారు. ప్రజా సేవకుడిగా, సామాజిక సేవలందిస్తూ, ప్రజల సమస్యలనే తన సమస్యలుగా గుర్తించి, ప్రజలకు తోడుగా ఉండే నాగా సీతారాములుకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు ప్రజా సేవకుడిగా, ప్రజలలో ఒకడిగా ఉంటూ మీ కోసమే పనిచేస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చాతకొండ కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి వీరయ్య, చింత రమేష్, రావు కిరణ్ కుమార్, వజ్జా చందు, దెయ్యాల సమ్మయ్య, ఉబ్బని రాజు, రావు మధు, కడియాల సత్యనారాయణ, బోయనపల్లి రాము, వల్లభనేని శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన అనంతారం కాంగ్రెస్ నాయకులు





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని అనంతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసారు. గ్రామానికి చెందిన యువకుడు పూనం వెంకన్న ఇటీవల మరణించాడు. వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు నగదును ఆర్థిక సాయంగా అందించారు. అనంతరం కంగల నాగమ్మ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్స రమేష్,ఉసికల వెంకటేశ్వర్లు, మలకం వీరభద్రం,బండారు పుల్లారావు, కల్తీ హనుమంతు, కుంజ సతీష్, రేపాల కోటేశ్వరరావు, కొడెం మహేష్, కల్పన, ఈసం పాపారావు, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇంటి గోడలు



**చర్ల, సూర్య(మేజర్‌న్యూస్)–** చర్ల మండల కేంద్రంలోని రైస్ పేటకు చెందిన పడిగల నారాయణ ఇంట్లో గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు గోడలు నానిపోయి కూలిపోయాయి. ప్రస్తుతం కురుస్తున్న కొద్దిపాటి వర్షాలకే గోడలు కూలిపోతే వర్షాలు ఉధృతంగా పడితే ఇల్లంతా కూలిపోతుందని నారాయణ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద అయిన నారాయణ చిరు వ్యాపారంతో పాటు పిండి మిల్లు నడుపుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడు. వర్షం కారణంగా తమ ఇంటి గోడలు వర్షానికి నానిపోయి ఒక్కసారిగా గోడలు కూలిపోయాయి. దీంతో వారివద్ద ఉన్న నిత్యావసర వస్తువులు అన్ని పాడై పోయాయి. రెక్కాడితే గాని డొక్కాడని వారు కూలిన గోడల మధ్యనే గడుపుతున్నారు. ప్రభుత్వ పెద్దలు, అధికారులు తమకు సహాయం చేసి ఇందిరమ్మ ఇల్లుని మంజూరు చేయవలసిందిగా నారాయణ కుటుంబ సభ్యులకు కోరుతున్నారు.

# వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి - ఖమ్మం కలెక్టర్

-లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి.

-వన మహోత్సవానికి పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో సమీక్ష సమావేశం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్దేశిత లక్ష్యాన్ని అధికారులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, వన మహోత్సవ కార్యాచరణ, ఉపాధి హామీ పథకం అమలుపై పెనుబల్లి మండల ఎంపిడివో కార్యాలయంలో అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మానవ మనుగడకు చెట్ల ఆవశ్యకత దృష్ట్యా, వన మహోత్సవం క్రింద మొక్కలు నాటి, వాటి సంరక్షణ చేపట్టాలన్నారు. మొక్కలు నాటుటకు పటిష్ట ప్రణాళిక, కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఏ మొక్క, ఏ రోజు, ఎక్కడ నాటుతారు, వాచ్ అండ్ వార్డ్ తదితర విషయాలు స్పష్ట పరచాలన్నారు. నాటిన మొక్కల పరిరక్షణ చేయాలని, వంద రోజులు కాపాడితే, ఆ తర్వాత అవి మనుగడ పొందుతాయన్నారు. నర్సరీల్లో ఎన్ని మొక్కలు లభ్యంగా ఉన్నవి, మొక్కలు నాటుటకు ఎన్ని ప్రదేశాలు గుర్తించింది ప్రణాళికలో ఉండాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కొరకు 8 ఫీట్ల పైబడిన ఎత్తు గల మొక్కలు నాటాలన్నారు. హైవే ఎంత పరిధి ఉన్నది చూసుకొని, రోడ్డుకిరువైపుల కిలోమీటర్ కు 400 చొప్పున మొక్కలు నాటుటకు కార్యాచరణ చేయాలన్నారు. నాటిన మొక్కల సంరక్షణ బాధ్యత సంబంధిత గ్రామ పంచాయతీకి అప్పగించాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో ఏపుగా పెరిగి, మంచి నీడ నిచ్చే వేప, మర్రి, రావి, జువ్వి, నేరేడు లాంటి వాటిని ఎంచుకోవాలన్నారు. ఉపాధి హామీ క్రింద మండల టార్గెట్ ను కలెక్టర్ సమీక్షించారు.

ఎన్ని పని దినాలు, ఏ ఏ పనులు చేపట్టారు, మేజర్ పనులు ఏవి చేపట్టినవి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉపాధి హామీ లో మెటీరియల్, వేజ్ క్రింద ఎంత మొత్తం ఖర్చయింది అడిగి తెలుసుకున్నారు. రోజువారీ కూలీ రూ. 280 ఇస్తున్నట్లు, దీనిని 300 ఇచ్చే విధంగా పనులు చేపట్టాలన్నారు. ఫిష్ ఫాదర్ పాండ్స్, సిసి రోడ్లు, క్యాటిల్ షెడ్లు ఎక్కువగా చేపట్టాలన్నారు. ఫిష్ ఫాదర్ పాండ్స్ తో ఉపాధితో పాటు, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, పెనుబల్లి ఎంపిడివో డి. అన్నపూర్ణ, తహశీల్దార్ నారాయణ మూర్తి, ఏపివో బి. మధుసూదన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ వేగవంతం - కలెక్టర్ అనుదీప్

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పరిశీలన
- త్వరలో జిల్లా మొత్తంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తి
- వన మహోత్సవానికి ప్రణాళికలకు ఆదేశం.
- వ్యవసాయానికి విత్తనాలు, ఎరువులు సిద్ధం
- పెనుబల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి జిల్లా మొత్తంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేస్తామని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సత్తుపల్లి నియోజకవర్గంలో భాగంగా శనివారం పెనుబల్లి మండలంలో పర్యటించారు. పెనుబల్లి మండలం రామచంద్ర బంజర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండల కార్యాలయాల అధికారులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా అధికారులతో మండల అభివృద్ధి, వన మహోత్సవం, రాబోవు వర్షాకాలంలో చేపట్టవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలను ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ. ఈ ఖరీఫ్ సీజన్లో అవసరమయ్యే విత్తనాలను ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని క్షేత్రస్థాయిలో పరిశీలించామని తెలిపారు. వ్యవసాయానికి ఎరువులు, విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు, వ్యవసాయ సీజన్ లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు అన్ని రకాలుగా అధికారులు సిద్ధం చేసారని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. అలాగే పెనుబల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనులకు ప్రతి సోమవారం బిల్లులు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. బేస్ మట్టానికి పూర్తిచేసిన నిర్మాణాలకు లక్ష రూపాయలు అందించామని అన్నారు. నిర్మాణ పనులు ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జిల్లాలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమానికి అధికారులు ప్రణాళికలకు సిద్ధం చేస్తున్నారని రోడ్ల వెంబడి వేపుగా పెరిగే పలు రకాల మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఫామ్ ఆయిల్ సాగుతో అధిక లాభం

-ఉద్యాన శాఖ అధికారి నగేష్, ఆయిల్ ఫెడ్ అధికారి నాగలక్ష్మి




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ఆయిల్ పామ్ సాగు లాభదాయకమని ఉద్యాన శాఖ, ఆయిల్ ఫెడ్ అధికారులు సూచించారు. పెనుబల్లి మండలంలోని మండలపాడు గ్రామంలో సోమవారం వారు పర్యటించారు. మండాలపాడు గ్రామంలోని సోమరాజు నరసింహారావు, వెంకట శ్యాంప్రకాశ్ , రామకిషన్ రైతుల భూమిలో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో ఉద్యాన అధికారి నగేష్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని చేకూర్చుతుందని అన్నారు. కోతులు, ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట పామాయిల్ పంట అని తెలిపారు. చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. ప్రభుత్వం 200 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి రైతులకు అందించడంతోపాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున అందిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంటకు ఎస్సీ ఎస్టీ లకు 100 శాతం, బీసీలు, చిన్న సన్న కారు రైతులకు 90 శాతం,ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు రైతులకు అందించి ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించాలని వారు సూచించారు.

## భూక్యా వీరభద్రం త్వరగా కోలుకోవాలి

- సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు



వైరా సూర్య మేజర్ న్యూస్::

సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం రోడ్డు ప్రమాదంలో కాలుకు దెబ్బ తగిలి వైరాలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను శనివారం పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు పరామర్శించారు.

త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారితోపాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు మెరుగు రమణ, వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు పరామర్శించారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

-మృతదేహం మార్చురీకి తరలింపు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఖమ్మం జిఆర్పి పోలీస్ పరిధిలోని సారథి నగర్ మామిళ్లగూడెం అండర్ బ్రిడ్జి దగ్గర డౌన్లైన్లో గుర్తుతెలియని 65 సంవత్సరాల వృద్ధుడు రైలు కింద పడి మృతి చెందాడు.మృతుడి కుడి చేయి మోచేతి దగ్గర శ్రీ అని రాసి పచ్చబొట్టు ఉన్నది. తల గుర్తుపట్టలేనంతగా ఛిద్రమై ఉన్నది .మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని పోలీసుల సమక్షంలో అన్నం ఫౌండేషన్ ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు.ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు,ఖమ్మం జి.ఆర్పి హెడ్ కానిస్టేబుల్ ఆళ్ల సత్యనారాయణ రెడ్డి ఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "మీడియాపై దాడి" హేయమైనది:బొల్లెపల్లి శ్రీనివాస్ వైరా టిడిపి పట్టణ అధ్యక్షులు



వైరా సూర్య మేజర్ న్యూస్::

హైదరాబాద్ మహా టీవీ కార్యాలయం పై బీఆర్ ఎస్.గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ వైరా టౌన్ అధ్యక్షుడు బొల్లేపల్లి శ్రీనివాసరావు మరియు వైరా టౌన్ కార్యదర్శి గుడ్ల నాగేశ్వరావు ఖండించారు ప్రజల వాణి మనోభావాలను వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలని మీరు చేసిన తప్పును సాక్షాధారాలతో ప్రచారం చేస్తే దాడి చేయడం మీడియా గొంతు నొక్కటమే మహా టీవీ కథనాలను ప్రచారం పట్ల అభ్యంతరాలు ఉంటే వివరణ కోరాలి లేదా ఖండించాలి అలా కాకుండా ఇటువంటి దాడులను క్షమించరానివి.

మహా టీవీ పై దాడి చేసిన వారిని తక్షణమే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని వైరాతెలుగుదేశం పార్టీ తరపునకోరుతున్నాము మహా టీవీ యాజమాన్యానికి అండగా ఉంటామని పార్టీతరపునసంఘీభావం తెలుపుతున్నాము.

# పీడీపీఎస్ ద్వారా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పత్తి కొనుగోలు

**–ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్న చైనా రేర్ ఎర్త్ మ్యగేట్స్**
**–సోషలిస్ట్, సెక్యులర్ పదాల తొలగింపును ప్రతిఘటించాలి**
**–సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పోన్నం వేంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు**



**వైరా సూర్య మేజర్ న్యూస్ః**
పీడీపీఎస్ ద్వారా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పత్తి కొనుగోలు వెళుతుందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను చైనా రేర్ ఎర్త్ ( మట్టి) కుదిపెస్తుందని, రాజ్యాంగం నుంచి సోషలిస్ట్, సెక్యులర్ పదాల తొలగింపును ప్రతిఘటించాలి సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పోన్నం వేంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం వైరా మండలం గన్నవరంలో జరిగిన సిపిఐ(ఎం) వైరా రూరల్ మండలం స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో ఉదయం "పార్టీ కార్యక్రమం – సిపిఎం విశిష్టత" పాఠ్యాంశం పొన్నం వెంకటేశ్వరరావు, "మధ్యాహ్నం పార్టీ నిర్మాణం-కర్తవ్యాలు పాఠ్యాంశం బొంతు రాంబాబు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి కొనుగోళ్ల బాధ్యత నుంచి కేంద్రం తప్పుకుని కార్పొరేట్ కంపెనీల చేతుల్లో పెట్టబోతుందన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా కనీస మద్దతు ధర(ఎమ్మెస్పీ)కు పత్తి కొనుగోలు పద్ధతికి మోడీ ప్రభుత్వం స్వస్తి పలికి "ధర వ్యత్యాస చెల్లింపు పథకం" (పీడీపీఎస్) పథకాన్ని అమలులోకి తేస్తుందన్నారు. పీడీపీఎస్ పథకంలో రైతు తన పత్తిని ఎక్కడైనా అమ్ముకోవచ్చని, మద్దతు ధర కంటే తక్కువ ధర వస్తే మిగిలిన డబ్బును కేంద్రం నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తారని తెలిపారు. సన్న, చిన్న కారు రైతులు ఎక్కువగా ఉన్న మన దేశంలో పీడీపీఎస్ పథకం పనిచేయదని, మధ్యప్రదేశ్ లో ఫెయిల్ అయినా అదిలాబాద్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమల్లోకి తెస్తున్నారని విమర్శించారు. కార్పోరేట్ల కోసం వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణ, రైతు వ్యతిరేక నల్ల చట్టాల్ని మరో రూపంలో అమల్లోకి తెచ్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, పత్తి కొనుగోలు నుంచి ప్రభుత్వం తప్పుకుంటే వ్యాపారులదే ఇష్టారాజ్యం అవుతుందని, వారే నేరుగా పత్తిని విదేశాలకు ఎగుమతి చేసి వేల కోట్లు సంపాదిస్తారని, కష్టపడిన రైతులకు పెట్టుబడి కూడా మిగలదన్నారు. భారత రాజ్యాంగ ప్రవేశిక నుంచి "సోషలిస్ట్" "సెక్యులర్' పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ చేసిన ప్రతిపాదనను ప్రజలందరూ తీవ్రంగా ప్రతిఘటించాలి కొరారు. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని, భారతదేశాన్ని హిందూ రాజ్యాంగా మార్చాలని చేస్తున్న కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని, సోషలిజం, సెక్యులరిజం పదాలు స్వతంత్ర సమరంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను ప్రతిబింబిస్తూ 140 కోట్ల భారతీయుల్లో ఐక్యత, స్ఫూర్తిని నింపుతాయని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్ర పోషించని ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడుస్తూ మితవాద, ప్రజావ్యతిరేక, విచ్ఛిన్నకర రాజకీయాలు చేస్తున్న బిజెపిని ఓడించడమే ప్రధాన ఎజెండాగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చైనాలో 70 శాతం ఉన్న రేర్ ఎర్త్ (మట్టి) ద్వారా 17 రకాల ఖనిజాలు ఉత్పత్తి అవుతాయని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్తంభింప చేసేంత శక్తి ఈ ఖనిజాలతో తయారైన మ్యాగ్నెట్స్ కు ఉందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చైనాలో 87% తయారు అవుతున్న "రేర్ ఎర్త్ మాగ్నెట్స్" ఎలక్ట్రిక్ వాహనాలు, రిఫ్రిజిరేటర్లు, లాప్ టాప్స్, యుద్ధ విమానాలు, ప్రతి ఎలక్ట్రానిక్ ఉత్పత్తికి అవసరమని, వీటి సరఫరా లేకపోతే ఆయా వస్తువుల ఉత్పత్తి నిలిచిపోతుందని అన్నారు. చైనా వస్తువులపై కక్షగట్టి 145% సుంకాలను ట్రంప్ విధించటంతో చైనా మట్టితో తయారైన రేర్ ఎర్త్ మాగ్నెట్ ఎగుమతులపై ఆంక్షలు విధించిందని, ట్రంప్ వాణిజ్య యుద్ధం వలన యావత్ ప్రపంచ పారిశ్రామిక, ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడిందని, కేంద్రం చైనాతో ఒప్పందం చేసుకోకుంటే దేశంలో, రాష్ట్రంలో పరిశ్రమలు మూత పడతాయని అన్నారు. రాజకీయ శిక్షణా తరగతులకు పార్టీ వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు మేరుగు రమణ, వైరా డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, మండల నాయకులు శీలం వెంకటరెడ్డి, కారుమంచి జయరావు, మాగంటి తిరుమలరావు, బాజోజు రమణ, చిత్తారు లక్ష్మణ్, కిలారు శ్రీనివాసరావు, బాణాల వెంకట్రావమ్మ, జర్రిపోతుల పుష్పరాజ్యం, మేడా శారాబంది, గుడిమెట్ల మోహనరావు, సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, కొణిదన కోటేశ్వరరావు, తుమ్మల జాన్ పాపయ్య, నర్వనేని చిన్న సత్యనారాయణ, మాగంటి సుందరమ్మ, నల్లమల కొటేశ్వరరావు, వెంపటి రాజా, రుద్రాక్షుల వెంకటాచారి, కారుమంచి పౌల్, కారుమంచి సుధాకర్, బాణాల కృష్ణమాచారి, గరిడేపల్లి సుబ్బారావు, షేక్ మజీద్ బి, షేక్ షైనాబి, షేక్ రేహనా, షేక్ బిలాల్, షేక్ జినిమియా, నల్లమోతు రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**– కార్మిక వర్గం సంగటితం కావాలి ,– సమ్మెతో మోడీకి కనువిప్పు కలిగించాలి**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక సవర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గం సన్నద్ధం కావాలని సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఐఎన్టియుసి అధ్యక్షులు త్యాగరాజన్ సిఐటియు అధ్యక్షులు రాజారెడ్డి టీబీజీకేఎస్ అధ్యక్షులు కాపు కృష్ణ పిలుపునిచ్చారు . సింగరేణి కార్మికుల సమావేశం జేవిఆర్ఓసిలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సమద్రాలు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వతంత్రానికి ముందు నుండి ఇప్పటివరకు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా విభజించి దేశంలో 50 కోట్ల మంది పైగా ఉన్నటువంటి కార్మిక రంగ రంగం యొక్క మెడపై కత్తి పెట్టి ఈ దేశంలో కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టే కొట్టేందుకు ఈ సార్వత్రిక సమ్మె జరుగుతుందని దేశంలో 50 కోట్ల మంది కార్మికులు జులై 9 వ తేదీ జరిగే సమ్మెలో పాల్గొంటున్నారని ఈ సమ్మె ద్వారా నరేంద్ర మోడీకి కనువిప్పు కలిగించాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు . అదేవిధంగా దేశ పరిరక్షణ కోసం కార్మిక వర్గ రక్షణ కోసం కార్మిక హక్కుల పరిరక్షణ కోసం జరిగే ఈ సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని దేశానికి ఒక సందేశాన్ని కార్మిక వర్గానికి ఒక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఇప్పటికైనా మోడీ కళ్ళు తెరిచి కార్మిక చట్టాల ఉల్లంఘనను ఆపాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగం నరసింహారావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఉపాధ్యక్షులు ధారా భీమయ్య భరణి రామారావు సూర్య ప్రకాష్ నిమ్మటూరు రామకృష్ణ యోబు ఐ ఎన్ టి యు సి నాయకులు రజాక్ రామారావు బట్టి విక్రమార్క సిఐ టి యు నాయకులు టీబీజీకేఎస్ నాయకులు ఏఐటి యు సి నాయకులు కార్యకర్తలు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్)

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
హైదరాబాద్లోని మహా న్యూస్ కార్యాలయంపై టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల దాడి అమానుషమని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఖమ్మం జిల్లా టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పత్రిక, మీడియా స్వేచ్ఛ ను హరించే కార్యక్రమాలను పార్టీలు, కార్యకర్తలు మానుకోవాలని హితవు పలికారు. మీడియా స్వేచ్ఛను కాపాడుకోవాలని, ప్రజలు, మేధావులు, జర్నలిస్టు సంఘాలను కోరుతున్నామన్నారు.

# వేసవి దాహార్తి తీర్చిన చిన్నారులకు సత్కారం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
తమ పాకెట్ మనీ తో వేసవి దాహార్తిని తీర్చిన నిరుపేద చిన్నారులు వర్షిని , హాసిని, సంజయ్, అజయ్, సారిక, క్రితిక్, జస్వంత్ లకు శనివారం విశ్వశాంతి విద్యాలయంలో సత్కారం లభించింది. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో చదువుకుంటున్న స్థానిక గాంధీనగర్ కు చెందిన నిరుపేద(3 నుంచి 7వ తరగతి) చిన్నారులు గత మే నెలలో సమీప అడవిలో పుల్లలు సేకరించి రోడ్డు వెంట చిన్న పందిరి ఏర్పాటు చేసి, దానిపై గుడ్డలు కప్పి చలివేంద్రం ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి రెండు వారాలపాటు మజ్జిగ, నిమ్మరసం, రాగి జావ అందజేసి అటుగా వెళ్లే వారి వేసవి వేసవి దాహార్తిని తీర్చారు. మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి ఈ సేవ ఎక్కువగా ఉపయోగపడింది. ఈ కార్యక్రమం కొనసాగటానికి పాఠశాల యాజమాన్యంతో పాటు అక్కడ పనిచేసే ఉపాధ్యాయురాలు మణి వీరికి సహకరించారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో పాటు సహకరించిన మణి టీచర్ను శనివారం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ,విద్యార్థులు కలసి సత్కరించారు. గతంలో వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పాఠశాలలో జరిగిన సేవా కార్యక్రమాలకు స్పందనగా తమకు ఈ ఆలోచన వచ్చిందని ఆ విద్యార్థులు పేర్కొన్నారు.

## పి.వి నరసింహా రావు జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
బహుబషా కోవిధుడు, ప్రధాన మంత్రి పదవి చేపట్టిన తెలంగాణ ముద్దు బిడ్డ పి. వి, నరసింహ రావు జయంతి సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ,

రాష్ట్ర ముఖ్య సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి , సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , తుంగతుర్తి ఎమ్మెల్యే సామ్యూల్ ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించినరు.

# రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి...



**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ఎరువుల, విత్తనాల కొరత రాకుండా పటిష్ట చర్యలు**
**-ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగును ప్రోత్సహించాలి,-ప్రతి ఏ.ఈ.ఓ. పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు**
**-ఎరువుల వాడకం తగ్గేలా రైతులకు అవగాహన కల్పించాలి**
**-వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల పని తీరుపై అధికారులతో సమీక్షించారు.వ్యవసాయ సాగు, ఎరువులు, విత్తనాల లభ్యత, రైతు భరోసా, రైతు భీమా, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ మండలాల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆధునిక సాగు పద్ధతులు పాటించడం, పంటల మార్పిడి విధానం అమలు వంటి కార్యక్రమాల్లో మన జిల్లా, రాష్ట్రంలో ఆదర్శవంతంగా తయారు చేయాలని సూచించారు.ఎరువులు, విత్తనాల లభ్యత పట్ల ఎటువంటి ఫిర్యాదులు రాకుండా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తనాల నాణ్యత చాలా కీలకంగా పరిగణించాలని, ఎక్కడ కల్తీ విత్తనాలు విక్రయం జరగకూడదనీ, ఎరువులు, విత్తనాల లభ్యత లేక రైతులు లైన్ లో ఉన్నారు అనే మాట ఖమ్మం జిల్లాలో రావడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు తన పరిధిలోని రైతుల గురించి సంపూర్ణ సమాచారం ఉండాలని అన్నారు.9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసి, వ్యవసాయ రంగ ప్రాధాన్యతను తెలియజేసిందని, ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.జిల్లాలో ఎరువులు, విత్తనాల స్టాక్ లభ్యత వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ కావాలని అన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల విలువ చేసే ఆయిల్ పామ్ దిగుబడి చేసుకుంటున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ పంట ఎక్కువ మొత్తంలో విస్తరించాలని అన్నారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకోవాలని, ప్రతి క్లస్టర్ కు ఒకే రకమైన లక్ష్యాలు కాకుండా స్థానిక పరిస్థితుల కనుగుణంగా ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తనకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలని, రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. వరి పంట వైపు మాత్రమే రైతు మొగ్గు చూపకుండా లాభసాటి పంటల సాగు జరిగేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుండి, రైతు వాటా డీడీలు తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన మంజూరు పత్రాల జారీ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. ఆధునిక సాంకేతికత ద్వారా వ్యవసాయం సాగు చేయడం వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో ఎరువుల వినియోగం తగ్గించడం, నేచురల్ ఫార్మింగ్ పెంచడం, సాగు దిగుబడి పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించి రైతులకు తరచూ అవగాహన కల్పించాలని అన్నారు. పొలం మధ్యలో ఫిష్ పాండ్ అభివృద్ధి చేయడం వల్ల వచ్చే లాభాల గురించి రైతులకు వివరించాలని అన్నారు. ప్రతి ఇంచ్ భూమి పూర్తి స్థాయిలో వాడుతూ రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేచురల్ ఫార్మింగ్ జరిగే పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని అన్నారు. జిల్లాలో ఇతర రైతులకు కూడా నేచురల్ ఫార్మింగ్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. నేచురల్ ఫార్మింగ్ చేసే రైతులతో సాధారణ రైతులకు అవగాహన కల్పన కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇంచార్జ్ జిల్లా ఉద్యానవన అధికారి ముత్యాలు, కూసుమంచి, వైరా, ఖమ్మం అర్బన్, సత్తుపల్లి, మధిర ఏడిఏలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారిణి అనిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ఈ-పాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు**
**-తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):/సత్తుపల్లి, జూన్- 28**

రైతులకు వ్యవసాయానికి కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ సత్తుపల్లి లోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు.ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, మందుల లభ్యతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ విత్తనాలు ఎక్కువగా అమ్ముడవుతున్నది, రైతులు అడిగే రకాలు అందుబాటులో ఉంచుతుంది అడిగి తెలుసుకున్నారు. ఎరువులు ఈ-పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరగాలని, మాన్యువల్ గా అంగీకరించేది లేదని కలెక్టర్ అన్నారు. ఈ-పాస్ మిషన్ పనితీరును పరిశీలించారు. విక్రయాల రిజిస్టర్లు నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తుండడంతో, రైతులు వరిపై మొగ్గు చూపుతున్నారని, అధిక లాభాలున్న హార్టికల్చర్ పట్ల రైతులను ప్రోత్సహించాలన్నారు. పామాయిల్ పంట చాలా లాభదాయకమని, అంతర పంటలుగా ఇతర పంటలను సాగు చేయవచ్చని అన్నారు. డ్రోన్ తో ఎరువుల, క్రిమీ సంహారకాల పిచికారీ తో ఖర్చు, సమయం ఆదా అవుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, వారి వారి లక్ష్యం మేరకు విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వి. శ్రీనివాస రెడ్డి, సత్తుపల్లి మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## డిగ్రీ పరీక్ష ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

**- అభినందించిన ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి అధ్యాపకులు**




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయము మే నెలలో నిర్వహించిన డిగ్రీ ఆరవ సెమిస్టర్ వార్షిక పరీక్షల ఫలితాలలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శుక్రవారం విశ్వవిద్యాలయం విడుదల చేసిన ఫలితాలలో కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు మెరుగైన స్కోరు సాధించారన్నారు.డిగ్రీలో మూడు సంవత్సరాలు కలిపి సిజిపిఏ ( క్యుములేటివ్ గ్రేడ్ పాయింట్ యావరేజ్ )లో బీఎస్సీ (బి.జెడ్సీ) లో భూక్య వెన్నెల 8.10, బి ఎ లో తేజావత్ నవ్య 7.64, బీఎస్సీ (ఎంపీసీఎస్) లో కల్లూరి ఈశ్వర చారి 7.54, బీకాంలో మద్రి అఖిల 7.10 పాయింట్లు సాధించారు. అదేవిధంగా తృతీయ సంవత్సరం ఆరవ సెమిస్టర్ బీఎస్సీ (బిజెడ్సీ)లో కె.సాయి హితేష్ 8.48, బీఎస్సీ (ఎంపీసీఎస్)లో కల్లూరి ఈశ్వరా చారి 8.29, బిఏ లో తేజావత్ నవ్య 8.00,బీకాంలో గుగులోత్ నితీశ 7.57 పాయింట్లు సాధించారన్నారు.ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం అభినందించారు.

## సాక్షి టీవీ కెమెరామెన్ గడ్డం సతీష్ కు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్ ) పరామర్శ

**-సతీష్ కు ఆర్థిక సాయం. అండగా ఉంటామని హామీ**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఇటీవల అనారోగ్యం పాలై ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాక్షి టీవీ కెమెరామెన్ గడ్డం సతీష్ కు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకత్వం బాసటగా నిలిచింది. ప్రభుత్వాసుపత్రికి వెళ్లిన జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, కార్యదర్శి చిర్రా రవి నేతృత్వంలోని జర్నలిస్టుల బృందం సతీష్ ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని జర్నలిస్టు నాయకులు సతీష్ కు సూచించారు. అండగా ఉంటామని పూర్తిస్థాయిలో కోలుకొని తిరిగి విధులకు హాజరు అయ్యేవరకు టీజేఎఫ్ సహాయ సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. తక్షణ సాయం కింద పదివేల రూపాయలు (10,000) ఆర్థిక సాయం అందజేశారు.

## ఇండిగో హాస్పిటల్ ప్రారంభం

**సూర్య ప్రతినిధి ఖమ్మం**







శనివారం పాత ఆంధ్రజ్యోతి హాస్పిటల్ రోడ్డు నందు నూతనంగా ఇండిగో హాస్పిటల్ ను ఘనంగా తుమ్మల యుగంధర్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతరావు లు ప్రారంభించారు. తరువాత ఇండిగో హెూమియో హాస్పిటల్ డాక్టర్ని సత్కరించి అభినందనలు తెలియపరిచారు.డాక్టర్లు వీరికి అభినందనలు తెలి పరిచారు. హెూమియో హాస్పిటల్ ఖమ్మంలో అంగరంగ వైభవంగా ఓపెన్ చేయడం చాలా గౌరపరమని ఖమ్మం కు ఇలాంటి ఎన్నో టెక్నాలజీలో ఉన్న ఇండిగో హెూమియో హాస్పిటల్ వంటివి ప్రజలకు అందుబాటులో ఉండాలని తుమ్మల యుగేందర్ తదితరులు నాయకులు వచ్చిన డాక్టర్స్ వీరికి అభినందనలు తెలియపరిచారు

# విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్,స్కాలర్షిప్ లు విడుదల చేయాలి

**-కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైంది,-ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**



రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్షిప్ లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ ఆరోపించారు. శనివారం వంశీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2022-23 ,2023 - 24,2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన బకాయిలు సుమారు 6వేల కోట్లకు పైగా ఫీజు రీఎంబర్స్ మెంట్, స్కాలర్షిప్లు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ పెద్దలు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేస్తామన్న మాటలు ప్రకటనలకే పరిమితమయ్యాయన్నారు. విద్యా సంవత్సరం పూర్తై కళాశాలలు పునఃప్రార ంభమైనా ఫీజు రియంబర్స్మెంమెంట్ నిధులు నేటికి విడుదల కాకపోవడంతో విద్యార్థి చదువుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఉన్నత చదువులకు ఆటంకం కలగకుండా అప్పులు చేసి ఫీజులను చెల్లిస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి పది రోజుల్లో ఫీజురీ యంబర్స్ మెంట్,స్కాలర్షిప్ బకా యిలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఉద్యమ కార్యాచరణ చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్నిహెచ్చరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత...

**-సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి....**

**-సీపీఎం మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి**

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్సీ ఆలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏదులాపురం గ్రామానికి చెందిన గణపారపు నాగేంద్రబాబుకు మంజూరైన 28,500 రూపాయల చెక్కును,బొడ్డు ఉమాకు మంజూరైన 16 వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడు తూ...అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సీపీఎం ఆధ్వర్యంలో సుమారు మూడు కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండలంలోని లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దుండిగల వెంకటేశ్వర్లు,దిగుట్ల బ్రహ్మం,గడ్డం సిద్దూ, ఆంజ నేయులు,బొడ్డు వెంకటేష్,కొండా రవి, గణపారపు రాఘవులు ,ఏపూరి కృష్ణ,సాయి,సురేందర్, రవీందర్ రెడ్డి,రాజేష్ బల్లి ఉదయ్ ,హు స్సేన్,భద్రయ్య, రవి ,బొడ్డు వెంకన్న,దుండిగల గోపి పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-**



మాజీ ప్రధాని స్వర్గీయ మాజీ భారత ప్రధాని పివీ నరసింహారావు జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు కాంగ్రెస్ కమిటీ సుదర్శన్ కోరివర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాఫర్ ,దళిత నాయకు దుశ్యామ్ మాదిగ, నాయకులు సతీష్ నాయుడు, ఏడవ వార్డు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మొహమ్మద్ ఇబ్రహీం, మాజీ యూత్ ప్రెసిడెంట్ పర్రె శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి నాగులవంచ శ్రీనివాస్

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**



వేంసూర్ ఉన్నత పాఠశాలలో 210 మంది విద్యార్థులకు, కురం గూడం పాఠశాలలో 30 మంది విద్యార్థులకు నాగులవంత శ్రీనివాస్ తండ్రి నాగులవంచ పుల్లయ్య జ్ఞాపకార్థం స్కూల్ బ్యాగులను విత్తరణ శనివారం ఆ పాఠశాలలో విద్యార్థులకు అందజేసి మాట్లాడారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల hm కె వి నరసింహారావు, మాజీ సర్పంచ్ ఎండి ఫైజుదిన్, లక్ష్మయ్య బాబు, మధు, రంగు రామారావు, హుస్సేన్, కరుణాకర్, ఉపాధ్యాయులు మధుసూదనరావు, మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మూడ్. మంగ మృతదేహానికి నివాళులు అర్పించారు

**-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండా పరిధిలోని సాయి ప్రభాత్ నగర్ కాలనీ కి చెందిన మూడ్. మంగ (80), శనివారం తెల్లవారు జామున అనారోగ్య కారణాలతో వారి స్వగృహం నందు మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం సాయి ప్రభాత్ నగర్ కాలనీ నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.కిషోర్, బానోత్.హరినాథ్,పూల్య,ప్రసాద్,శేఖర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న చలో పూసుగూడెంనీ విజయవంతం చేయండి..

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, బోయినపల్లి సుధాకర్ రావు..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



ఈనెల 30వ తేదీన జరిగే చలో పూసుగూడెం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ములకలపల్లి మండలంలోని పూసు గూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు వద్ద ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రాజెక్ట్ భూనిర్వశిత రైతులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# పామాయిల్ ఫ్యాక్టరీ ని సందర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్**



మండల పరిధిలోని అప్పారావు పేట గ్రామంలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ శనివారం సందర్శించచారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. సిబ్బంది చేపడుతున్న పనులను పర్యవేక్షించారు ఈ క్రమంలోనే ఫ్యాక్టరీలో జరుగుతున్న పనులను ఈడి ప్రశాంత్ కుమార్ కు ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ వివరించారు. సందర్శించిన వారిలో పి అండ్ పి మేనేజర్ జై సత్యనారాయణ పాల్గొన్నారు.

# మంగళ బోడులో ఆరోగ్య శిబిరం....

**అన్నపురెడ్డిపల్లి /చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల పరిధిలోని మద్దుకూరు గ్రామ శివారు అటవీ ప్రాంతమైన మంగలి బోడులో శనివారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యాధికారి ప్రియంక పర్యవేక్షణలో వైద్య సిబ్బంది గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జ్వర పీడితులను గుర్తించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ జ్వర పీడితులనుండి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ పంపించామని, గర్భిణీలు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేశామన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ముఖ్యమని, బహిర్భూమికి వెళ్లి వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు విరోచనాలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విరోచనాలు వస్తే ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలని, ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు వెంటనే ఆరోగ్య కార్యకర్త, ఆశలకు సమాచారం ఇచ్చి ఎర్రగుంట పిహెచ్సి వచ్చి చికిత్స చేయించుకోవాలని, పిల్లలు, యుక్త వయసు బాలికలకు పోషక విలువలు కలిగిన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వయసుకు తగ్గట్టు బరువు ఎత్తు ఉండే విధంగా పిల్లలను చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రకాష్ రావు, భవాని, రాందాస్, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



# కోయగూడెంఓపెన్ కాస్ట్ లోపర్యటించిన డైరెక్టర్



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రు శనివారం పర్యటించారు. కోయగూడెం సందర్శించి, వ్యూ పాయింట్ ద్వారా ,బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను, పరిశీలించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఇల్లందు ఏరియా సింగరేణి జి.యం .వి.కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. ఓ. సి. లో సర్ఫేస్ మైనర్ భారీ యంత్రం ద్వారా, జరిగే బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను, బొగ్గు నాణ్యతను పరిశీలించి ,వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు, తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి, రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా, ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి ఐయే లాగా చూడాలని, ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన, జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో యస్వోటు జియం జాకీర్ హుస్సన్, కోయగూడెం పి.ఓ గోవింద రావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారం , ఇల్లందు ఏరియా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

### జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి జేవిఆర్ ఓసీలో ఏర్పాటు చేసిన కార్మిక యూనియన్ల జేఏసీ సమావేశంలో మాట్లాడారు. కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మెతో కనువిప్పు కలగాలన్నారు. 44 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్‌లుగా మార్చడాన్ని వ్యతిరేకించారు. కార్పొరేట్ సంస్థలకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రను ఖండించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు సెంట్రల్ కమిటీ మెంబర్ ఈశ్వర్, ఫిట్ సెక్రెటరీ పిచ్చయ్య, జి.ఎస్ శ్రీనివాస్, ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రెటరీలు, చంద్రశేఖర్, తిరుపతి, అశోక్, పిపి రాజు, సాగర్, కాజా భక్ష, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ పొజిషన్స్ కార్డు, రుణ సౌకర్యాలు కల్పించాలి

### అన్నవరపు సత్యనారాయణ



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని అమ్మ సత్రం భూమి సాగు చేస్తున్న రైతులందరికీ పొజిషన్స్ కార్డు ఇచ్చి రుణ సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శులు అన్నవరపు సత్యనారాయణ కోరారు. శనివారం సిపిఎం పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు ఆరోలిన పేదలకు ఇవ్వాలన్నారు. భూభారతిలో అరులైన రైతులందరికీ తక్షణమే పట్టాలిచ్చి రుణ సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో , పార్టీ మండల కార్యదర్శి వాంకుడోత్ కోబల్, ధారావత్ వెంకన్న, తేజావత్ ఎంకన్న, మెల్లనాగేశ్వరరావు లాకావత్ కుమార్ గొగ్గల సుధీర్ స్రవంతి పాల్గొన్నారు.

# జూలై 9 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### సింగరేణి కార్మిక సంఘాల నాయకులు...



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** దేశంలో అధికార బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు జూలై 9 న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చాయని సింగరేణి కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణం జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ప్రాంగణంలో ఏఐటీయూసీ , ఐఎన్టియుసి, సిఐటియు, టీబీజీకేఎస్, ఐఎఫ్టియు యూనియన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను సింగరేణిలో కూడా జయప్రదం చేయాలని , సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ప్రతి ఒక్కరు జూలై 9న దేశవ్యాప్త సమ్మెకు మద్దతు తెలుపుతూ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో స్వాతంత్ర్యం రాక ముందు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను సింగరేణి లో అమలు చేస్తే కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని, కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సింగరేణిలో సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా నూతన బొగ్గు గనులు ఏర్పాటు, సొంత ఇంటి పథకం, మారుపేరుల సమస్య, పెర్క్స్ పై ఆదాయపన్ను, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం చెల్లింపు, ప్రతి కార్మికునికి కనీస పెన్షన్ రూ 9 వేలు, ఇతర పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మిక సమస్యల పరిష్కారానికి కార్మికులందరు సమ్మె విజయవంతం చేసి సింగరేణి కార్మికుల సత్తా కేంద్ర ప్రభుత్వానికి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీతారామయ్య, సుధాకర్, ఐఎన్టీయూసీ త్యాగరాజన్, ఐఎన్టీయూసీ రజాక్, సి.ఐ.టి.యు తుమ్మల రాజిరెడ్డి, విజయ గిరి శ్రీనివాస్, టీబీజీకేఎస్ కాపు కృష్ణ, మాదాసు ఈశ్వర్ , బ్రాంచ్ నాయకులు, అన్ని గనుల ఫిట్ కార్యదర్శిలు, ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జీఎంలను సన్మానించిన ఐఎన్టియూసి బృందం





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం సింగరేణి సంస్థ కార్పొరేట్ ప్రధాన కార్యాలయంలో భూపాల్ పల్లి నుండి హెడ్ ఆఫీస్‌కు జి.ఎం,హెచ్.ఆర్.డి.గా పదోన్నతి పై వచ్చిన టీ.వెంకట్రాంరెడ్డి, అదేవిధంగా మణుగూరు నుండి కార్పొరేట్ హెడ్ ఆఫీస్‌కు సివిల్ జి.యం గా పదోన్నతి పై వచ్చిన డి.వెంకటేశ్వర్లులను ఐఎన్టియూసి బృందం మర్యాద పూర్వకంగా కలిశారు.ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు,కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు శనివారం జీఎంలను కలిసి పూల బొకేహా ఇచ్చి శాలువతో సన్మానించి స్వాగతించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ హెచ్ఆర్డి, సివిల్ నుండి ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని జి.ఎం లను కోరిట్లు తెలిపారు. ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరావు,చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.కె గౌస్, ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య,గోపు కుమార స్వామి, ఎం.డి.సత్తార్ పాష, శనగరపు కుమార్, సెంట్రల్, బ్రాంచ్ కార్యదర్శిలు, విప్లవ రెడ్డి, కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు,పోషం శ్రీనివాస్, ఎం.కొమురయ్య, కాల్వల శ్రీనివాస్, అజార్ ఖాన్, సురేష్, నాయకులు భాను కమల్, సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### జూలై 9న దేశ వ్యాప్తంగా ఒక రోజు సమ్మె

### కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం కార్మిక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సింగరేణి కార్మిక అనుబంధ సంఘాలు డిమాండ్ చేసాయి. శనివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని 'శేషగిరిభవన్'లో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సిఐటియు అనుబంధ సింగరేణి సంఘాలు, టిజిబికెఎస్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్ టీయూసీ త్యాగరాజన్, సీఐటీయూ రాజిరెడ్డి, టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 9న భారతదేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఒక రోజు సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మిక సంక్షేమం కోసం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి బీజేపీ మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా అమల్లోకి తీసుకొచ్చిందని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేసారు.కార్మిక సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోతుందని, సమ్మె చేసే హక్కు లేని పరిస్థితి రాబోతున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. బార్గేయినింగ్ చేసే అవకాశం ఉండదని, దీనికి వ్యతిరేకంగా సమ్మె నిర్వహిస్తున్నామన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం ఉందని, కార్మిక వర్గం వ్యతిరేకంగా పరిపాలన చేస్తుందని ఆరోపించారు.కార్మికుల సంక్షేమం, భద్రత, బతుకు తెరువు చూపించాలన్నారు. 44 లేబర్ కోడ్ చట్టాలను కుదించి..4 లేబర్ కోడ్ చట్టాలను అన్ని రకాలుగా కార్మికులకు అమలుపరచాలన్నారు. జీతాల కోసం కాదు బతుకుల కోసం ఒక రోజు టోకెన్ సమ్మె చేస్తున్నామని, అవసరమైతే దీర్ఘకాలిక పోరాటం చేస్తామని పేర్కొన్నారు. అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి కేంద్ర ప్రభుత్వ విధానాలని తిప్పికొట్టాలన్నారు.అన్ని వర్గాల ప్రజలు కార్మిక, రైతు రాజకీయ పార్టీలు, 50 కోట్ల మంది ఈ సమ్మె లో పాల్గొంటున్నట్లు తెలిపారు.

# కొమ్ముగూడెంలో శిధిలావస్థ చేరిన పశు వైద్యాశాల భవనం



నూతన భవనపశు వైద్యశాల నిర్మించాలి : దుర్గా ప్రసాద్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో పశు వైద్యశాల శిథిలావస్థకు చేరింది.దింతో పశు వైద్య సిబ్బంది, పశువులను తోలుకు వచ్చిన రైతులు లోపలికి వెళ్లాలంటే భయపడుతున్నారు. శిధిలావస్థకు చేరుకున్న పశువైద్యశాలను తొలగించి నూతన పశు వైద్యశాలను నిర్మించాలని పలు ప్రజా సంఘాల నాయకులు కోరారు. నూతన భవనం నిర్మించి పశు వైద్యశాలలో మూగజీవాలకు వైద్య సేవలు చేయాలని భారతీయ గోరు బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోత్ దుర్గాప్రసాద్ పలుమార్లు స్థానిక మండల అధికారులకు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించారు.వినతి పత్రాలకు అధికారుల నుండి స్పందన కరువైంది.గతంలో జూలూరుపాడు మండల పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కొమ్ముగూడెం గ్రామాన్ని సందర్శించారు. శిథిలవస్థలో ఉన్న పశు వైద్యశాలను పరిశీలించి నూతన పశు వైద్యశాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం మండల అధికారులు బేఖాతార్ చేస్తున్నారని దుర్గాప్రసాద్ ఆరోపించారు. ప్రతిపాదనలు పంపించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ మరో మారు కొమ్ముగూడెం గ్రామంలోని



శిధిలావస్థలో ఉన్న పశు వైద్యశాలను పరిశీలించి నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని దుర్గాప్రసాద్ కోరారు.శిధిలమైన భవనాన్ని తొలగించకుండా వైద్య సేవలు నిర్వహిస్తే ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుందని,తమ గ్రామంలో నూతన పశు వైద్యశాలను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

# సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

### సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కు అందజేత



**కొత్తగూడెంసింగరేణి, సూర్య (మేజర్న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు జరుపుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ.1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృతి చెందిన రామగుండం- 1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ పెంద్రి రంజిత్ కుమార్ భార్య లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమార్కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య లతకు రూ.1.2 కోట్ల ప్రమాద బీమా కింద చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అమలు జరుపుతున్న రూ.1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయ మైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ వినీలా, ఎస్బీఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డిఎం సుభాని, పాల్గొన్నారు.

# మంచానికి పరిమితమైన గుబ్బల సతీష్

### జర్నలిస్టు కిరణ్ కుమార్ ఆర్థిక సాయం..



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** మంచానికి పరిమితమైన సతీష్ కు ఆర్థిక సహాయాన్ని అందజేసిన కిరణ్ గండికోట .పూర్తి వివరాల్లోకి వెళితే ప్రమాదవశాత్తు గోడ కూలి నడుము మీద పడడంతో గుబ్బల సతీష్ వెన్నుపూస దెబ్బతిని రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. కుటుంబ పోషణకు ఆటోడ్రైవర్ వృత్తిగా జీవనం సాగిస్తున్న సతీష్ గత 15 సంవత్సరాలుగా మంచానికే పరిమితమై అవస్థలు పడుతున్న దీన పరిస్థితి.ఆర్థికంగా కుటుంబం నలిగిపోతుంది.వైద్యం, మెడిసిన్స్ కొరకు వేలాది రూపాయలు ఖర్చవుతుంది. సతీష్ దీన పరిస్థితి కుటుంబ ఇబ్బందులను ఆర్థిక ఇబ్బందులను గమనించిన గండికోట కిరణ్ గుబ్బల సతీష్ ఇంటికి వెళ్లి పరామర్శించి, అతని ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని నేనున్నానని ధైర్యం చెబుతూ.. సతీష్ కు ప్రతినెల రూ 1వెయ్యి మెడికల్ ఖర్చులకు అందజేస్తున్నారు. ఈనేపథ్యంలో సతీష్ రెండు కాళ్లు తొలగించకుంటే ప్రాణాలకే ప్రమాదమని, హైదరాబాద్ లోని ఓ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్లు చెప్పారు. సాయం చేయటానికి మంచి మనసుతో పాటు ఆర్థిక సాయం కూడా చేసే తత్వం ఉన్న కిరణ్ వారికి అండగా నిలిచి మెడికల్ ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.అంతేకాకుండా ఆపరేషన్ తరువాత గుబ్బల సతీష్ వారి కుటుంబ బతుకుతెరువు కోసం వ్యాపారం చేసుకుంటామని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వు ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయి ఇంతకన్నా మానవత్వం దైవత్వం మరొకటి లేదు అనే కొటేషన్లు చదువుకొని వదిలిపెట్టే వారే ఉన్న నేటి సమాజంలో అందుకు భిన్నంగా కిరణ్ కుమార్ గండికోట ఆచరణలో చేసి చూపుతున్నారు.గుబ్బల సతీష్ కుటుంబం వ్యాపారం చేసుకోవడానికి అవసరమయ్యే పెట్టుబడి పెడతానని హామీ ఇచ్చారు.. దీంతో పట్టణంలోని పలువురు జర్నలిస్ట్ కిరణ్ కుమార్ కు అభినందనలు తెలుపుతున్నారు.

# సింగరేణి జల, సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి





### నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలి

### ఇంధన శాఖ అన్ని విభాగాల ప్రాజెక్టుల పర్యవేక్షణకు డ్యాష్ బోర్డు

### సింగరేణి పై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి సంస్థ చేపట్టనున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాట్ల సన్నాహాలను మరింత వేగవంతం చేయాలని, కాల పరిమితిని విధించుకొని సత్వరమే ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్లో సింగరేణి కాలరీస్ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టనున్న సోలార్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్, ఇతర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్లపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ పై నిర్మించనున్న 300 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ పై నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ లకు ఇరిగేషన్ శాఖ ద్వారా రావాల్సిన అనుమతులకు లేఖలు రాయాలని ఆదేశాలు ఇచ్చారు. అనుమతుల కోసం నిత్యం సంబంధిత విభాగాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. అలాగే ఈ ప్రాజెక్టును పూర్తి లాభదాయకంగా చేపట్టేలా ఆదేశాలు ఇచ్చారు.అలాగే సింగరేణి సంస్థ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో ఏర్పాటుచేయ తలపెట్టిన 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డిపిఆర్ లను వచ్చే నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టును మరింత ఆమోదయోగ్యంగా మార్చేందుకు వీలుగా అధునాతన సాంకేతికతను వినియోగించు కోవాలన్నారు. రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ నీటి సంపు ఆధారంగా నిర్మించ తలపెట్టిన 500 మెగావాట్ల పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. అలాగే రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసే 800 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటుపైనా కూలంకశంగా చర్చించారు. రాజస్థాన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ఈ అంశాన్ని వీలైనంత త్వరగా క్యాబినెట్లో ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్లాంట్ లతోపాటు సింగరేణి ఏర్పాటు చేయనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజీ సిస్టం వంటి ఇతర పనులపై కూడా ఆయన నిశితంగా సమీక్షించారు. ఇంధన శాఖకు సంబంధించిన అన్ని విభాగాల పనితీరును, చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుగా డాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించారు. పథకాల అమలులో వేగం పెంచాలని ఆయన ఆదేశించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ . బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్, ఫ్లోటింగ్ సోలార్, పునరుత్పాదక ప్రాజెక్టులకు సంబంధించి వివరించారు. సింగరేణి సంస్థ ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 7 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనుకుంటుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి పలు రకాల అనుమతులు ఇప్పించ వలసిందిగా కోరారు. ఈ వ్యాపార విస్తరణ చర్యల వల్ల సంస్థ సుస్థిర భవిష్యత్ సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ అనీలా, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, ఈడీ (ఎస్టీపీపీ) చిరంజీవులు, జీఎంలు జానకీ రామ్, శ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతం లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

-చెరుకు అభివృద్ధి మండలి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



ప్రభుత్వ పాఠశాలల బలో పేతం లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని చెరుకు అభివృద్ధి మండలి (సీడీసీ) మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్ పిలుపునిచ్చారు.మండలం లోని మంగ్రాజుపల్లి లో లీలాప్రసాద్ మనవరాలి పుట్టిన రోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు బ్యాగులు, కుర్చీలను వితరణ గా అందించారు.శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ స్థాయి విద్య ను అందిస్తున్నారని పేర్కొన్నారు.అదే విధంగా ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నెల్లూరి అనురాధ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తొర్తి గురవయ్య, ఉపాధ్యాయులు. నాగులీరా అంగన్వాడీ టీచర్ సుజాత నవ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ పాఠశాలల ఆకస్మిక తనిఖీ

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ కే సత్యనారాయణ రెడ్డి శనివారం తిరుమలా యపాలెం కేంద్రంలోని పలు విద్యాలయాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. మొదట స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీరోలు. ప్రాథమిక పాఠశాల ఏలువారిగూడెం . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జల్లేపల్లి . ప్రాథమిక పాఠశాల పాతర్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించి, రికార్డులు పరిశీలించారు. అలాగే విద్యార్థుల భోజన మెనూ, పరిశుభ్రత, వారి ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. అలాగే పలువురు విద్యార్థులతో మాట్లాడి అభ్యాసనా పరిమను పరిశీలించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం సూచిస్తున్న, అమలు చేస్తున్న కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులంతా విధిగా అమలు చేయాలన్నారు. విద్యార్థులకు నిర్వహించే సమ్మిట్ పరీక్షను పక్కాగా నిర్వహించాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ కే సత్యనారాయణ రెడ్డి ఆదేశించారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

-కస్తూర్బాలో వైద్యశిబిరం

సింగరేణి సూర్య మేజర్ న్యూస్




సింగరేణి(కారేపల్లి జూన్ 28)వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశు భ్రతతో వ్యాధులు దరి చేరవని కారేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్ అన్నారు. అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆదేశాలతో శనివారం కారేపల్లి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రెండు పూటల స్నానంతో పాటు పొడి దస్తులు వేసుకోవాలని సూచించారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. దోమలు వ్యాప్తి లేకుండా పరిసరాలు పరిశుభ్రత ఉండాలని దానికి విద్యార్థుల తోడ్పాటు ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జీ.ర%ఖ%స్నీ సౌజన్య, ఏఎన్ఎంలు చందన, సులోచన, సరస్వతి, ఉపాధ్యాయులు స్వాతి, విజయ, మమత ఆశాల ఆదెర్ల దేవకరుణ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- చలమాల విఠల్ రావు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....



జూలై 09 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు కార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం రోజున స్థానిక వి.ఎం. బంజర్ రింగ్ సెంటర్ నందు సిఐటియు మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం మండల అధ్యక్షులు తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చలమాల విఠల్రావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తున్నది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు.కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు లేబర్ కోడ్ ల ద్వారా కాలరాయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేశారని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చిన నుండి కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. కావున కార్మికులు ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జూలై 09 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు వివిధ యూనియన్ బాధ్యులు గుడిమెట్ల బాబు, మిద్దె స్వామి, అన్నపరెడ్డి లక్ష్మయ్య, జి. వెంకటేశ్వర్లు, కొప్పుల గోవిందరావు, బుడ్డియ్య, దొంతు మాధవ, చందు, కడియం రాజు, ధనలక్ష్మి, కృష్ణ, కాకా సుజాత, రాజకుమారి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మహాన్యూస్ ఛానల్ పై దాడి అమానుష చర్య

-దాడి వెనుక ఎంతపెద్దవారున్నా చర్యలు తప్పవని హెచ్చరిక

-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ :- సూర్య మేజర్ న్యూస్



మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై బిఆర్ ఎస్ మూకల దాడిని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అమానుష చర్య అని పేర్కొన్నారు. మీడియా సంస్థల కార్యాలయాలపై ఈ రకంగా భౌతిక దాడులకు పాల్పడడం, విధ్వంసం సృష్టించడం దారుణమని ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి అని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి పక్షాన ప్రభుత్వం తరపున ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. సంస్థలు, వ్యవస్థలపై పెయిడ్ ఆర్టిస్ట్ లతో ఈ విధంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్యంలో సరైనదికాదని స్పష్టం చేశారు.. పార్టీ పరంగా ఛానల్స్ నిర్వహిస్తూ పెయిడ్ ఆర్టిస్ట్ లతో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగపరుస్తూ ప్రభుత్వంపై ఇష్టమొచ్చిన రీతిలో బురద జల్లుతున్నారని అన్నారు. ఏదైతే నిజాన్ని నిర్భయంగా అధికార పక్షమనో, ప్రతిపక్షమనో తేడా లేకుండా ధైర్యంగా న్యూస్ ప్రచారం చేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా గాని ధైర్యంగా న్యూస్ ప్రచురిస్తున్న ప్రింట్ మీడియాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం అండగా ఉంటూ పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులకు చోటులేదని అన్నారు. న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడికి పాల్పడి హత్యాయత్నానికి ప్రయత్నించిన వారి వెనుక ఎంతటి ఎంత పెద్దవారున్నా వదిలిపెట్టేదిలేదని దోషులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరి ంచారు. ఇలాంటి దాడులను అరాచకాలను సహించేదిలేదన్నారు.

## కోర్టుతీర్పును అమలుచేయకుండా అన్యాయం చేస్తుండు


-విలేకరుల ఎదుట బాధితరాలు ఆవేదన..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి జూన్ 28)ప్రేమించి పెళ్ళి చేసుకోని వేధింపులకు గురిచేస్తున్న భర్త పై కేసు పెట్టగా మనోవర్తి ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చిందని దానిని అమలు చేయకుండా తన భర్త అన్యాయం చేస్తున్నాడని కారేపల్లి మండలం మాధారంకు చెందిన శైలజా ఆరోపించింది. శనివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ మాధారంకు చెందిన ఏనుగు శివయ్య 16 ఏండ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడని, మాకు ఒక కుమారుడు కలిగినట్లు తెలిపింది. నాపై అనుమానం పెంచుకున్న భర్త శివయ్య పుట్టిన కొడుకును సైతం కాదన్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో తాను కోర్టులో భర్తపై కేసు వేసినట్లు తెలిపింది. డీఎన్ఏ పరీక్షలో సైతం ఇరువురి కొడుకుగా తేలిందని, దీంతో భార్య, కొడుకు పోషణకు మనోవర్తి చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చిందని బాధితురాలు పేర్కొంది. అప్పటి నుండి మనోవర్తి ఇవ్వక పోవటంతో పాటు మాధారంలో శివయ్య పేరుతో ఉన్న భూమిని సైతం అమ్మకాని పెట్టాడని, మరో మహిళతో సహజీవనం సాగిస్తున్నాడని శైలజా ఆరోపించింది. దీనిపై కారేపల్లి పోలీస్ స్టేషన్ కేసు పెట్టగా పోలీసులు న్యాయం చేసే క్రమంలో మాధారంకు చెందిన కొందరు పెద్దమనుషులు నా భర్తకు వత్తాసు పలుకుతూ పోలీస్ స్టేషన్ నుండి తీసుకెళ్లారని ఆరోపించింది. శివయ్య పేరున ఉన్న భూమి తమ కుమారుడు పోషణ నిమిత్తం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి తహసీల్దార్, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపింది.

# మధిర ఘనంగా పీవీ 104వ జయంతి వేడుకలు



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

భారత రత్న, భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వజయంతి వేడుకలు మధిర పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా పీవీ నరసింహారావు దేశానికి అందించిన అత్యుత్తమ సేవలను కొనియాడారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావి మన తెలుగువాడు కావడం మనందరికి గర్వకారణమని, వారి సేవలను గుర్తించి భారత అత్యుత్తమ పురస్కారం భారతరత్న తో కేంద్ర ప్రభుత్వం వారిని గౌరవించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్, నిడమనూరు వంశీకృష్ణ, పత్తిపాటి సంగయ్య, బొమ్మ కంటి హరిబాబు, బిట్ర ఉద్దండయ్య, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, కోట దేవిడ్, ఎర్రగుంట రమేష్, తన్నీరు రామకృష్ణ, బాహాటం శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారుమాజీ ప్రధాని, భారత రత్న పి.వి నరసింహారావు గారి 104వ జయంతి వేడుకలు.మధిర పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈరోజు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారత రత్న పి వి నరసింహారావు గారి 104వ జయంతి సందర్భంగా మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంస్కరణలకు రూపకల్పన చేసి...ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత దేశాన్ని ముందు వరసలో నిలిపిన దేశ భక్తుడు పి.వి నరసింహారావు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని ప్రశంసించారు. 17బాషల్లో నిష్ణాతులు, రాజనీతిజ్ఞుడు, ప్రముఖ సాహితీ వేత్త, గ్లోబల్ ఇండియా సృష్టికర్త దివంగత పీవీ నరసింహారావు చూపిన మార్గం దేశానికి ఆదర్శనీయం అని కొనియాడారు.

# బత్తుల కృష్ణయ్య మృతి బాధాకరం

## –సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు



**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 28 :**

మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన బత్తుల కృష్ణయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తన నివాస గృహం అయినటు వంటి తాళ్లూరు వెంకటాపురంలో తుది శ్వాస విడిచారు కృష్ణయ్య కు కుమారుడు కుమార్తె ఉన్నారు విషయం తెలుసుకున్న గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత తోటకూర శేషగిరిరావు తన అనుచరులతో కృష్ణ నివాస గృహానికి వెళ్లి కృష్ణయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కుటుంబీకులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతిని సంతపాన్ని వ్యక్తం చేశారు తోటకూర వెంట మాజీ గ్రామ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాదు జొన్నలగడ్డ బాలరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులుఆయన వెంట ఉన్నారు.

# శ్రీ సేవాలాల్ సేన స్టేట్ కమిటీ సెక్రటరీగా లాలు ప్రసాద్ ఎన్నిక



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన భవనంలో గురువారం జరిగిన శ్రీ సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలో మండల పరిధిలోని ధర్మ తండా గ్రామానికి చెందిన జర్పుల లాలు ప్రసాద్ శ్రీ సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సెక్రటరీగా ఎన్నిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ధర్మ తండా ప్రజలు,పాలేరు నియోజకవర్గ బంజారా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒక చిన్న గిరిజన తండాలో పుట్టి పెరిగి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ, ఎంఈడి, ఎంసిజే విద్యార్హతలు పొంది బంజారా జాతి హక్కుల సాధనలో తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా గతంలో అనేక పోరాటాలు చేసి రాష్ట్ర కమిటీ సెక్రటరీగా ఎన్నిక కావడం ధర్మ తండా గ్రామానికి గర్వకారణంగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మహాసభలో లాలూ ప్రసాద్ మాట్లాడుతూ...ప్రభుత్వం గిరిజన జాతికి ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లంబాడి ఎమ్మెల్యేలకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని,మైదాన ప్రాంతంలో కూడా ఐటీడీఏల శాఖలను ఏర్పాటు చేయాలని, లంబాడాలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని,జీవో నెంబర్ 3ను పునరుద్ధించాలని, శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రెండు కోట్ల రూపాయల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్,రాష్ట్ర ఇన్చార్జి సైదా నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్నాయక్ గిరిజన నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగాన్ని పురస్కరించుకొని కూసుమంచి మండల శ్రీ సేవాలాల్ సేన వ్యవస్థాపకులు శ్రీ తేజావత్ భాస్కర్, పాలేరు నియోజకవర్గ సేవలాల్ జయంతి ఉత్సవాల కోఆర్డినేటర్ జర్పుల భద్రు నాయక్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# జ్ఞాపకార్థం ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందుకీ. శే. లు వంటిపల్లి జగన్మోహన్ రావు ని స్మరించుకుంటూ వారి సతీ మణి సత్యవతి, కుమారుడు – కోడలు వంటిపల్లి సుధాకర్– రజిత శనివారం వృద్ధులకి మతి స్థిమితం లేని వారికి అన్నదాన నిర్వహించారుఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి కీ. శే. లు జగన్మోహన్ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సత్యవతి సుధాకర్ రజిత లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఎవరైనా అన్నదానం కార్యక్రమం నిర్వహించాలనుకొనేవారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 సంప్రదించగలరు.

# కూసుమంచిలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

## –79మందికి రూ.25లక్షల చెక్కుల పంపిణీ చేసిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన 79 చెక్కులకు గాను 25 లక్షల 2500 రూపాయల చెక్కులను కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ రావు, మాజీ సర్పంచ్ లు బజ్జూరి వెంకటరెడ్డి, చాట్ల పరుశురాం, పెంద్ర అంజయ్య, భీష్మాచారి, ముదిరెడ్డి కేశవరెడ్డి, ఇంటూరి పుల్లయ్య, బొంగా నాయక్, అంజయ్య, బెల్లంకొండ కిరణ్, చిలకబత్తిని రామారావు, బానోతు రవి నాయక్, మల్లికార్జున్ గౌడ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అవెన్యూ మొక్కల పరిశీలన



**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 28 :**


మండల పరిధి ముగ్గు వెంకటాపురం గ్రామంలో అవెన్యూ మొక్కలను యం పీ డీ ఓ చంద్రశేఖర్ పరిశీలించారు అనంతరం మొక్కల చనిపోయిన వాటికి వెంటనే రీప్లేస్ మెంట్ చేయించాలని కార్యదర్శులను హెచ్చరించడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను కలిసి నిబంధనల ప్రకారం ఇళ్లను నిర్మించుకోవాలని బకాయిలు కూడా వెంటనే చెల్లించడం జరుగుతుందని వర్షాకాలం ప్రారంభం అయిందని అందుకే వేగ వంతంగా నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరిగింది. అంతే కాకుండా అంగన్వాడీ భవనాన్ని ఆయన పరిశీలించి మెనూ ప్రకారం ఆహారం అందించాలని కేంద్రాలలో పరిశుభ్రత పాటించాలని, సమయపాలన పాటించాలని ఆదేశించడం జరిగినది ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అగన్వాడి కార్యకర్తలు ఆశాలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల కళాశాలల ఫీజుల దోపిడిని అరికట్టండి

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి జాతీయ బి. సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ వినతి**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం పట్టణం లోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆ సంఘం ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రన్ని అందించారు అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం ప్టణం లో విద్య వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతుందనీ పీజు నియంత్రణ లేకుండా పోయిందనీ, ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ఇష్ట రాజ్యంగా ఫీజులు బదులు చేస్తన్నారనీ అన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించక పొగా ఒక్క క్యాంపస్ కి పర్మిషన్ తీసుకొని 4నుంచి 5 క్యాంపస్ లు నడుపుతున్నా అధికారులు పట్టించుకోవడం బాధాకరం అని అన్నారు.అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాల లు నర్సరీ విద్యార్థికి 70నుంచి 80 వేలు పీజులు వసూలు చేస్తున్నారనీ, బుక్స్ అని డ్రెస్స్ అనీ అధిక మొత్తంలో పీజులు వసూలు చేస్తున్నారనీ ఇంతకీ నిబంధనలు పాటిస్తున్నారా అంటే అది లేదు ఫైర్ ఇంజన్ కూడా తిరగనటువంటి ఇరుకు అయిన బిల్డింగ్ లను అద్దె కి తీసుకొని పిల్లలను హింసకు గురి చేస్తున్నారనీ ఫిటినెస్ లేని బస్సులు, అర్హత లేని



ఉపాధ్యాయులు అస్తవ్యస్తమైన హాస్టల్ సౌకర్యలతో పిల్లలు ఇబ్బంది పడుతుంటే వారి తల్లి తండ్రులు అనేక మంది పిర్యాదు చేశారనీ ఇదే విషయాన్ని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు పోయామని తెలిపారు .అధికారులకు కొంత సమయాన్ని ఇచ్చిన తర్వాత సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో దిగుతాం అనీ శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగయ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి, మండల నాయకులు ఎనుముల రాము యాదవ్, బయ్యారపు నరేంద్ర, లాయర్ చారి పాల్గొన్నారు..

# పేద విద్యార్థులకు 20 పలకలు వితరణ

**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 28 :**



మున్సిపాలిటీ పెరుగులో గల అంబేద్కర్ నగర్ కు చెందిన గుంటక శ్రీనివాస్ దాసు (వెటర్నరీ రిటైర్ ఉద్యోగి) ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు తన వంతు సహాయంగా 20 పలకలు స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కు శనివారం అందజేశారు వరకా రామారావు శ్రీనివాస్ దాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఐ

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**




పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జితేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతకాని మండల మహాసభ శనివారం రామకృష్ణాపురం గ్రామంలో పెరిక ప్రభాకర్ నగర్ నందు మార్గం శ్రీను గోగుల ఆదినారాయణ అధ్యక్షత న జరిగింది. మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితిసభ్యులు జముల జితేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని బడుగు బలహీన వర్గాల విడుత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అన్నారు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్ముతుందని దేశ ప్రజల పట్ల మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం చెత్తసిద్ధి లేదని ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడుతుంటే యుద్ధం పేరుతో దేశాన్ని మతం పేరుతో దేశ ప్రజలను విచ్ఛిన్నం చేసి కులాలు, మతాలుగా విభజించి దేశాన్ని చేస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల పట్ల వ్యవసాయ కూలీల పట్ల మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి ఉపాధి హామీ పథకాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు అరికట్టలేని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులకు లక్షల కోట్లు ఖర్చు పెడుతుందని లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రద్దు చేస్తుందని




ఆయన విమర్శించారు. రానున్న కాలంలో మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గాన్ని కోరారు.అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అద్యక్షుడుగా వేముల జానకి రాములు , కార్యదర్శి గా గోగుల ఆదినారాయణ తో పాటు 19 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహాసభ ప్రారంభ సూచికగా పగిడిపల్లి ఏసు పతాకావిష్కరణ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, పగిడిపల్లి ఏసు, కూచిపూడి రవి,రాసాల మోహన్ రావు దూసరి శ్రీరాములు పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను , మాజీ ఎంపిపి కన్నెబొఇన విజయమ్మ రైతు సంఘం మండల అధ్యక్షులు దొబ్బల వెంగలరావు, కార్యదర్శి పదిమెల వెంకటనరసయ్య గ్రామ కార్యదర్శి పగిడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో మాజి ప్రధాని పి వి నరసింహారావు 104వ జయంతి వేడుకలు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మాజి ప్రధాని, భారతరత్న బహు భాషాకోవిదుడు,భారతదేశ సంస్కరణల పితామహుడు స్వర్గీయ పి వి నరసింహారావు 104 వ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పి.వి.చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి వి నరసింహారావు ఒక న్యాయవాది,1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రి గా, భారతదేశానికి తొమ్మిదవ ప్రధాన మంత్రిగా 1991 నుండి 1996 వరకు పనిచేసినారని, వారు బహుభాషావేత్త అని, ప్రధాని పదవిని అధిష్టించిన మొదటి దక్షిణాత్యులని అంతేగాక మన తెలంగాణకు చెందిన తెలుగు వారిగా ఖ్యాతి గడించారని, భారత ఆర్ధిక వ్యవస్థలో విప్లవాత్మమైన సంస్కరణలకు బీజంవేసి,కుంటుబడ్డ వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకొన్న మేధావి అని కొనియాడారు.భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం నడిపించిన అపర మేధావి అని మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,నగర ఓబీసీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, రజీ భాయ్, అల్లే సాయికిరణ్, నూకారపు వేంకటేశ్వరరావు, యూసఫ్, జాకీర్ హుస్సేన్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, లింగాల రవికుమార్, బోడా శ్రావణ్,బచ్చులకూరి నాగరాజు,మహమూద్, సంపటం నరసింహరావు, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, కె నారాయణ, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవికుమార్, కాళంగి కనకరాజు, రమణ, ఫరీద్ ఖాద్రి, రాకేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, హరినాథ్,ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, చల్లా ప్రతిభారెడ్డి,బలుసు లక్ష్మి, సుగుణ నీలవేణి, ఆర్ కె తదితర నాయకులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే

**-పాఠశాలలు పచ్చదనంతో కళకళలాడాలి, -ఎంపీడీఓ. యం. యర్రయ్య**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందేనని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను శనివారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు.విద్యార్థుల సంఖ్య తో పాటు పలు అంశాల పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల ఆవరణలో గడ్డి లేకుండా శుభ్రం చేయించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.నిర్లక్ష్యం వహించకుండా అప్రమతంగా ఉండాలని సూచించారు.విద్యార్థుల సంఖ్య ను పెంచేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి గడి లేకుండా ఎప్పటికప్పుడు తీయించాలని సూచించారు.వివిధ రకాల పూల మొక్కలతో కళకళలాడే విధంగా మంచి ఆహారధకరమైన వాతావరణంలో పాఠశాలలు ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్తి గురవయ్య ఉపాధ్యాయులు నాగుల్ మీరా,పంచాయితీ కార్యదర్శి రామారావు అంగన్వాడీ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.